ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 21, ఏప్రిల్ 2026 16 పేజీలు






## మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలి

### వీసి లో ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

**కొత్తగూడెం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాదు నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి

16వ పేజీలో...



## కాంగ్రెస్ హయాంలోనే సీతారామను.. పూర్తి చేస్తాం

హరీష్‌రావుకి సొంత పార్టీలో రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. కబ్జాదారులను, అవినీతి కాంట్రాక్టర్లను పక్కన పెట్టుకొని హరీష్ రావు నీతులు చెబుతున్నాడని పేర్కొన్నారు. సిగ్గులేకుండా ఏ ముఖం పెట్టుకొని మళ్లీ అధికారంలోకి వస్తామని చెబుతున్నారని

2వ పేజీలో...

కమిషన్ల కోసమే రూ.8వేల కోట్ల పనులను పూర్తి చేశారు

టీఆర్ఎస్‌లో తన స్థాయి ఏమిటో తెలియక హరీష్‌రావు ఆందోళన చెందుతున్నాడు

విలేకరుల సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

బిఆర్ఎస్‌లో తన స్థాయి ఏమిటో తెలియక కాలేశ్వరరావు అనే హరీష్ రావు ఖమ్మంలో పిచ్చిప్రేలాపనలు పేలాడని, ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి తో బి ఆర్ఎస్ లో తగిన ప్రాధాన్యం లేక హరీష్ రావు మెంటల్ బ్యాలెన్స్ తప్పడని తుమ్మల పేర్కొన్నారు. అవినీతి, భూ కబ్జాలు గురించి నీతులు చెప్పే హరీష్ రావు తాను మీటింగ్ పెట్టింది భూకబ్జా కోరుల స్థలంలోనే అనే విషయాన్ని మర్చిపోయాడని అన్నారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త




## పచ్చని అడవుల్లో.. పేకాట అడ్డాలు!

రోజుకు రూ.లక్షల్లో డబ్బుల లావాదేవీలు

కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాలు

అప్పుల బారిన పడుతున్న గ్రామీణులు

ఇంటింటా కలహాలకు కారణమవుతున్న పేకాట

యువత భవిష్యత్తు అంధకారంలోకి

నిర్వాహకుల దందా.. అధికారులకు సవాల్

కన్నుగప్పి సాగుతున్న అక్రమ గేమ్‌లు

బాధిత కుటుంబాల ఆవేదన గళం

చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

సింగం సార్ దృష్టి పెట్టరు

**ఇల్లందు, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో మెల్లగా మొదలైన 'పేకాట' ఇప్పుడు పెద్ద సామాజిక సమస్యగా మారుతోంది. ఒకప్పుడు అప్పుడప్పుడూ జరిగే ఆటగా భావించిన ఇది, నేడు నిత్యవృత్తిగా మారి అనేక కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీస్తోంది. పచ్చని అడవులు, పంట పొలాల మధ్య దాగుడుమూతల ఆటలాగా సాగుతున్న పేకాట స్థావరాలు గ్రామాల ప్రశాంతతను చెదరగొడుతున్నాయి.ప్రతి రోజు లక్షల్లో డబ్బులు చేతులు మారుతున్నాయి.**

### పేకాటకు బానిసవుతున్న యువత

ఈ గేమ్‌లలో యువకులు మాత్రమే కాకుండా మధ్యవయస్కులు కూడా పాల్గొంటున్నారు. కొందరు నిర్వాహకులు ప్రత్యేకంగా స్థావరాలు ఏర్పాటు చేసి, రహస్యంగా గేమ్‌లు నిర్వహిస్తున్నట్లు

2లో...



2వ పేజీలో...

## అస్తవ్యస్తంగా అంగన్వాడి కేంద్రాలు

### వసూళ్లకు తెరలేపిన సూపర్వైజర్లు సత్తుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు తీరు

**సత్తుపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని తల్లులు పిల్లల సంక్షేమ కొరకు ప్రవేశపెట్టి కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలు పర్యవేక్షణ లోపం కారణంగా అట్టి కేంద్రాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని ఆయా గ్రామస్తులు, ప్రజల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. కేంద్రాలుసక్రమంగాపర్యవేక్షి ంచాల్సి న సూపర్వైజర్లు కాసులకు కక్కుర్తి పడటం వల్ల అట్టికేంద్రాలు పట్టించుకోకుండా పోయేటప్పుడు కేంద్రాలు చతికిలపడ్డాయని అయ గ్రామస్తుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం తల్లులు, గర్భిణీలు, పిల్లల కోసం అంగన్వాడి కేంద్రాలకు ప్రతిరోజు సన్న

## పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు అడ్డుకట్ట

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అధికారులతో సమీక్ష



16వ పేజీలో...

## ఉచితంగా పశుగ్రాసం పంపిణి

*తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు దంపతులు సోమవారం కల్లూరులో గల శ్రీ వేణుగో



పాలస్వామి దేవాలయంలో ఉన్న గోశాలకు సుమారు 100 కట్టల పశుగ్రా సాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గతంలో గోశాలకు ఉచితంగా పశుగ్రాసాన్ని అందజేశారని, తాను కూడా గోశాలకు ఉచితంగా ఒక ట్రాక్టర్ పశుగ్రాసాన్ని అందిస్తున్నట్లు ఈ సంద ర్భంగా తూము శ్రీనివాసరావు తెలిపారు. తన పొలంలో ఉన్న పశుగ్రాసాన్ని గోశాలకు అందించాలనే ఉద్దేశంతో పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

*తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. గ్రీవెన్స్ డే సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల



రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు ఆధ్వర్యంలో రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడం లేదని, అక్కడ ఎవరూ నిర్వాహకులు కూడా లేరని ఆరోపించారు. ఈ సందర్భంగా వినతిపత్రాన్ని తహాశీల్దార్‌కు అందజేసిన అనంతరం బొంతు మాట్లాడతూ ఈ రబీ సీజన్‌లో ఆర్బాటంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయకుండా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోయారు. సాధారణ రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే కొనుగోలు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శీలం ఫకీరమ్మ, పులి వెంకట నర్సయ్య, పేరసాని తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

*తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు తల్లాడలో ఘనంగా జరుపుకున్నారు. ఈ



సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఘనత చంద్రబాబు నాయుడిదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దూపాటి భద్రరాజు, నాసగోని సురేష్, మొక్కా కృష్ణార్జునరావు, ఎల్లంకి వెంకటయ్య, దుగ్గిన్ని వెంకటేశ్వర్లు, రావూరి రవి ప్రసాద్, కె. సత్యనారాయణ, నారపోగు ప్రసాద్, కొమ్మినేని రాము పాల్గొన్నారు

## భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కండి

**మన సరుకులకు 50 శాతం సుంకాలు చెల్లించాలని మోడి, ట్రంప్ ఒప్పందం**

**ట్రంప్ నిర్ణయాలను ఖండించలేని స్థితిలో మోడి ప్రభుత్వం**

**రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్ ఆగ్రహం**

*తల్లాడ, ఏప్రిల్ 20, ప్రభాతవార్త*

అమెరికా వస్తువులు మన దేశానికి వస్తే పన్ను మినహాయింపు ఉంటుందని మన సరుకులు అమెరికాకు వెళితే 50 శాతం సుంకాలు చెల్లించే విధంగా ట్రంప్, మోడి ఒప్పందాలు చేసుకున్నారని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతినేని సుదర్శన్ ఆరోపించారు. స్థానిక వాసవి కళ్యాణ మండపంలో రైతు సంఘం జిల్లా మహాసభలో ప్రారంభ సూచికగా సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు సంఘం జెండాను ఆవిష్కరించగా





మహసభకు దురికి కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మన దేశంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండగా ఇక్కడ పండిన పంటలకు అమెరికాకు తరలిస్తే 50 శాతం సుంకాలు చెల్లించే విధంగా మోడి ప్రభుత్వం అమెరికాతో ఒప్పందం చేసుకుందని, ట్రంప్ రాక్షస చర్యలను ఖండించే పరిస్థితిలో మోడి ప్రభుత్వం లేదని దుయ్యబట్టారు. 1936 సంవత్సరంలో ప్రారంభమైన రైతాంగ పోరాటం 90 సంవత్సరాలకు చేరిందన్నారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పది వేల గ్రామాలకు విముక్తి కల్పించిన ఘనత తమదేనన్నారు. కేంద్ర, రాష్ట్ర మెడలు వంచేలా పోరాటాలను భవిష్యత్తులో మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా నలుమూలల నుండి రైతు సంఘం ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, మహిళా సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, శీలం ఫకీరమ్మ, వీరభద్రం, బొంతు రాంబాబు, బండి రమేష్, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహనరావు, కళ్యాణపు కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, మేడి బలరామ్, సుందరరావు పాల్గొన్నారు.

## తనికెళ్ళలో ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది వేడుకలు...

*కొణిజర్ల ఏప్రిల్ 20 ప్రభాత వార్త :*

మండల పరిధిలో తనికెళ్ళలో ఆదివారం నాడు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది వేడుకల హిందూ సమ్మేళనం నిర్వహించారు. సంఘ మూలాలతో జాతీయ బావాలు కలిగించేలా అనేక రంగాల్లో విస్తరించి దేశవ్యాప్తంగా సేవలందిస్తుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా వందేమాతరం రవీందర్ హాజరై మాట్లాడుతూ గడపలోనే కులం గడప దాటితే హిందువులం అని. సమాజంలో కుల వివక్షత లేకుండా మనమంతా కలిసి ఉండాలని. హిందుత్వం అంటే మతం కాదు మన జీవనం నిదానమని అన్నారు. భారతదేశంపై విదేశీ దురాక్రమణదారులు మన దేశం మీద అనేకసార్లు దండెత్తి దేశ సంస్కృతి నాశనం చేస్తూ దేశ సంపదని దోచుకు వెళ్లారు. కానీ మన దేశం ఎప్పుడు వేరొక దేశముపై యుద్ధానికి వెళ్లలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రామడుగు నరసింహచార్యస్వామి, సంకిపల్లి కీర్తి రెడ్డి, తూము అప్పారావు, కాటేపల్లి లక్షీ మ్నారాయణ, మందడపు రామారావు, నెల్లూరు కోటేశ్వరరావు, బందారు నరేష్, కవిడ మురళీకృష్ణ, పెరిక బాలాజీ , హిందూ సమ్మేళనం నిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







## ప్రమాదవశాత్తు బాలుని మృతి

**మామిళ్ళవాయి లో అలుముకున్న విషాదఛాయలు**

*అశ్వాపురం, ప్రభాతవార్త ఏప్రిల్ 20:*

వెంకటాపురం గ్రామ పంచాయతీ లోని మామిళ్ళవాయి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తుమ్మల చెరువు మాజీ ఎంపిటిసి, బి ఆర్ ఎస్ మండల నాయకుడు బొర్రా శ్రీనుబాబు తన కుమారుడు రాహుల్ తో కలిసి ఆదివారం ఇల్లందులో తన బంధువుల ఇంట్లో కార్యం నిమిత్తం ఇల్లందుకు వెళ్ళాడు. అక్కడ అతని కుమారుడు రాహుల్ బైక్ నడుపుతూ క్రింద పడిపోవడంతో అపస్మారక స్థితి లోకి వెళ్ళాడు. అతనిని మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రి కి తరలించగా ఆదివారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాహుల్ భౌతిక కాయాన్ని సోమవారం మామిళ్ళవాయి గ్రామానికి తరలించగా గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ, విద్యలో, క్రీడల్లో అత్యున్నత ప్రతిభ కనపర్చే రాహుల్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## వడదెబ్బతో వ్యక్తి మృతి.

*ఎర్రుపాలెం, ఏప్రిల్ 20: ప్రభాతవార్త.*

మండల పరిధిలోని రాజుపాలెం గ్రామానికి చెందిన స్వర్ణ నరసింహారావు (62) వడదెబ్బకు గురై ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు నరసింహారావు తన సొంత అవసరాల నిమిత్తం మధ్యాహ్నం నరసింహపురం గ్రామం వెళ్లి వచ్చాడని, సాయంత్రం ఐదు గంటల సమయంలో చూడగా మృతి చెంది ఉన్నాడని భార్య గోవిందమ్మ తెలిపింది. వెంటనే కుటుంబ సభ్యులు రెవెన్యూ అధికారులకు సమాచారం అందించగా సోమవారం ఉదయం జిపిఓ శ్రీనివాసరావు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నరసింహారావు మృతదేహాన్ని పోస్టుమార్టం కు మధిర తరలించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు గోపాలరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. మృతదేహాన్ని గ్రామ సర్పంచ్ గురజాల మరియమ్మ, ఉపసర్పంచ్ కోగంటి భాగ్యమ్మ, కోగంటి సత్యనారాయణ, గుమ్మళ్ళ మోహన్రావు, స్వర్ణ భీమయ్య తదితరులు మృతదేహాన్ని సందర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

*వైరా టౌన్.. ఈనెల 11న ,ప్రభాతవార్త:*

వార్త వైరా పాత సెంటర్ సెంటర్ కాంగ్రెస్ ఆఫీస్ సమీపంలో ఆటో ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన మాలోత్ కృష్ణ (55) ఖమ్మం నుండి పెనుబల్లి వెళుతుండగా ద్విచక్ర వాహనం అడ్డురావడంతో ఆటోపాల్టి కొట్టింది ఈ మేరకు గాయాలపాలైన మాలోత్ కృష్ణను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి...

*వైరా, ఏప్రిల్ 20 ,ప్రభాతవార్త:*

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ గుండెపోటుతో ఓ వ్యక్తి మరణించిన సంఘటన వైరా మద్యం డిపో



సమీపంలో సోమవారం చోటుచేసుకుంది పోలీసులు ప్రకారం పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన దుంప ధర్మయ్య(65) అనారోగ్యంతో ఉండగా ఖమ్మంలో చికిత్సలు చేయించుకుని వైరా బస్టాండ్ చేరుకొని వైరా నుండి పెనుబల్లి వెళ్లేందుకు సత్తుపల్లి డిపోకు చెందిన బస్సులో వెళుతుండగా గుండెపోటుతో మృతి చెందాడు మృతదేహాన్ని 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు..

# విజనరీ లీడర్ ఏపీ సీఎం చంద్రబాబు



**సారపాక ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం బూర్గంపహాడ్ మండలం సారపాక సెంటర్ లో కనకమెడల హరిప్రసాద్ కార్యాలయ ఆవరణం వద్ద తెలంగాణ రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పినపాక నియోజకవర్గం సమన్వయకర్త పోటు రంగారావు అధ్యక్షతన కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అని కొడియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందిస్తూ పార్టీని ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్రావు, టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల సత్యనారాయణ, రాష్ట్ర టీ ఎన్ టి యు సి నాయకులు చావా మహేశ్వర్ రావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, విశాలాంధ్ర బాబు, సుబ్బారావు, రామకిషోర్, రమణ నాయుడు, గల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# రైతు మహాసభలకు తరలి రండి



భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త:

ఈనెల 23, 24,25 తేదీలలో కొత్తగూడెం పట్టణంలో జరగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల సందర్భంగా 23 వ తారీఖున జరిగే ప్రారంభ సభకు వేలాదిగా తరలి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని 11,14 వార్డు కమిటీల ఆధ్వర్యంలో రైతు మహాసభల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రైతు సంఘం రాష్ట్ర మహాసభలు కొత్తగూడెంలో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు రైతు సంఘం అఖిలభారత అధ్యక్ష కార్యదర్శులు అశోక్ దావలె విజ్జు కృష్ణన్ తోపాటు ప్రధాన నాయకత్వం పాల్గొంటున్నారని అన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో దేశవ్యాప్తంగా రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చిస్తారని అన్నారు. భవిష్యత్తులో రైతు సమస్యల పరిష్కారం కోసం నిర్వహించబోయే పోరాటాలను రూపొందిస్తారని నర్సా రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని ఎన్నో ప్రత్యేకతలు కలిగిన ఈ మహాసభల విజయవంతనికై పార్టీ శ్రేణులు విస్తృతంగా కృషి చేయాలని నర్సా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారిల్లి సంతోష్ కుమార్, సభ్యులు పుణ్యవతి, గణపతి, అమ్మ సావిత్రమ్మ, స్వరూప, శివకుమారి, తడికల కుమారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థిలకు సన్మానం

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త:



ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాలలో భద్రాద్రి కి చెందిన ఏరుకొండ సత్యబాబు, కల్పన దంపతుల కవల పిల్లలు, 1000 మార్కులకు గాను లహరికి 992, రమ్యకి 990 మార్కులు సాధించారు. వీరు యజ్ఞజా స్కూల్ పూర్వ విద్యార్థులు కాగా ఆ స్కూల్ కరస్పాండెంట్ చిగురుమళ్ళ ఉషారాణి , శ్రీనివాస్ ఆద్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వృక్షమిత్ర లయన్ డా. గోళ్ళ భూపతి రావు కృష్ణార్జున రావు లు లహరి రమ్య లను ఘనంగా సన్మానించి నగదు పారితోషికాన్ని అందించారు. ఈ సందర్భంగా గోళ్ల భూపతి రావు మాట్లాడుతూ 99 శాతం మార్కులు సంపాదించిన లహరి రమ్యల ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వారి కి విజ్ఞప్తి చేశారు. ప్రతి మనిషికి, చదువు వారి అభ్యున్నతికి తోడ్పడుతుందని, మనం ఎక్కడ నుండి వచ్చామో, ఏ వర్గానికి చెందిన వారమో అప్రస్తుతం అని, ప్రతి విద్యార్థి లహరి, రమ్యలాగా చదువే లక్ష ్యంగా చక్కగా చదువుకుని అత్యున్నత స్థాయికి చేరుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో యజ్ఞజా స్కూల్ కరస్పాండెంట్ చిగురుమళ్ళ ఉషారాణి, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ కామిశెట్టి కృష్ణార్జునరావు, మహిళా సమైక్య సంఘ జిల్లా అధ్యక్షులు శ్రీమతి మేకల లత, స్కూల్ అధ్యాపకులు కరోషి భవాని, వరలక్ష్మి, జానకి, సునీత, శృతి, లలిత, జకీరా, వికాస్ వర్మ, బషీదా, నీలిమ, రాణి, నవ్య, లావణ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ సతీష్



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పాల్వంచ సీఐ సతీష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామంలోని పశువుల సంత ప్రాంతంలో సర్పంచ్ బొర్రా సుభద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు తరలించే క్రమంలో సంబంధిత పత్రాలు ఉండాలని , రైతులకు సంబంధించిన గేదెలను తరలించేటప్పుడు సంబంధిత వాహనంలో ఎక్కువ గేదెలను తరలించకుండా ట్రాలీ లాంటి ఆటోలో ఒకటి లేదా రెండు మినీ వ్యాన్ లాంటి వాటిలో కనీసం నాలుగు మాత్రమే తరలించే విధంగా ఉండాలని అవి కూడా అధికారుల అనుమతితో తరలించాలని కొనుగోలు చేసుకున్న వారు తమకి పాడికి సంబంధించిన గేదలను తరలించాలని అన్నారు. దూరప్రాంతాలకైతే అదే ఆటోలో పశువులకి మేత, మంచినీటిని అందుబాటులో ఉంచుకొని కొంత దూరం ప్రయాణించిన తర్వాత విశ్రాంతి కోసం ప్రయాణం ఆపి అదే క్రమంలో మేత మంచినీటిని అందించాలని సూచించారు. గర్భిణి తో ఉన్న గేదలు, లేదా అప్పుడే పుట్టిన గేదలను దూడ సహా తీసుకువెళ్లే క్రమంలో తప్పకుండా సంబంధిత వెటర్నటీ డాక్టర్ను సంప్రదించి వారి అనుమతులతో తరలించాలని సూచించారు. సంత ప్రాంతం నుండి పశువులను కటిక శాలలకు తరలించవద్దని అట్టి వారి పై నిఘా ఏర్పాటు చేస్తున్నామని తప్పకుండా అక్రమంగా తరలిస్తూ వ్యాపారాలు చేస్తే చట్టపరమైన చర్యలతో పాటు కొన్ని కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాలను తాము తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. వ్యవసాయానికి ఒక ఉపయోగపడే ఎద్దులు సంత ప్రాంతంలో కొనుగోలు చేసుకుని వెళ్లే క్రమంలో అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా పలు వాహనాల్లో పశువులను తరలించే క్రమంలో గాయాలు పాలైన ఎక్కువ ఒక్కదానికొకటి ఆనుకొని తరలించిన అట్టి వాహనాన్ని సీజ్ చేయడమే కాకుండా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వారపు సంత ప్రశాంతంగా అధికారుల సూచనల మేరకు సంత నిర్వహించే నిర్వాహకులు నడుపుకోవాలని ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై నాగ బిక్షం, పంచాయతీ కార్యదర్శి భవాని, వెటర్నరీ డాక్టర్ రాజేందర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు రెండా పుల్లారెడ్డి, యారం నాగిరెడ్డి, గ్రామ పెద్దలు సుబ్బరామిరెడ్డి, సీతారామరెడ్డి, దామోదర్ రెడ్డి, చేతుల పెద్ద రత్నం, సుబ్బారెడ్డి, నర్సి రెడ్డి, గ్రామస్తులు సంత నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

## - భద్రాద్రి రామాలయంలో ప్రత్యేక పూజలు

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు ఆశీర్వచనం చేయించారు. పునుగునోల గోత్రం నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణి దేవాన్ను పేరిట ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణానికి చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రజలందరూ కూడా గుర్తుంచుకుంటారని, భద్రాచలం కరకట్ట నిర్మాణం రామాలయం అభివృద్ధి భద్రాచలం నుంచి లొట్టిపిట్ట గండి వరకు రోడ్ల నిర్మాణం పీహెచ్ సి ల నిర్మాణం వాటర్ ట్యాంకులు శబరి వద్ద బ్రిడ్జి నిర్మాణం నిర్మాణం తాళి పేరుపై చర్ల వద్ద బ్రిడ్జి నిర్మాణం భద్రాచల పట్టణంలో కరకట్ట నిర్మాణం నాలుగు రోడ్ల వెడల్పు సెంట్రల్ లైటింగ్ చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారి యొక్క చేసిన అభివృద్ధి కార్యక్రమాన్ని గుర్తించుకుంటూ ఉన్నారని తెలుగుదేశం పార్టీ మహబూబాద్ పార్లమెంటు సభ్యుడు కొడాలి శ్రీనివాస్, పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరు చిట్టిబాబు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు రేపాక రాంబాబు, కార్యదర్శిలు ఆదినారాయణ, రాజమండ్రి అచ్యుతరావు వీక చిట్టమ్మ, నూటలపాటి దాసయ్య, పోటు వెంకటేశ్వర్లు, కొండవీటి అశోక్, ఎం. వెంకటేశ్వర్లు, కొండవీటి చిరంజీవి, కొండవీటి రమేష్, కొర్లపాటి రాము తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొలం పనులకు వెళ్లే రైతులకు రహదారి ఉంచాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



బైరాగులపాడు గ్రామం నుండి పెద్ద చెరువు కింద వున్న పొలాల వైపు కు వెళ్లే గ్రావెల్ రోడ్డు ను ఒక రైతు జెసిబి తో తొలగించడం వల్ల అటువైపుకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడతారని రోడ్డును తొలగించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలంటూ ఆ ప్రాంతానికి చెందిన రైతులు దుమ్ముగూడెం మండల అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు గత ఎన్నో సంవత్సరాలుగా అటువైపు వెళ్లే రైతులకు రహదారి సౌకర్యం ఉండేదని రహదారిని తొలగించడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడతారని రైతులు అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు రైతులు అటువైపుకు వెళ్లేలా రహదారి సౌకర్యాన్ని పునర్నిర్మించేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# సమ్మర్ డాన్స్ కోచింగ్ శిబిరం ప్రారంభం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం లోని మడోన్నా స్కూల్లో క్రేజీ మాస్టర్ డాన్స్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో 45 రోజుల సమ్మర్ స్పెషల్ డాన్స్ కోచింగ్ శిబిరం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడోన్నా స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ శ్రీమతి రూపారాణి ఏ జె ప్రభాకర్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనగరం వంటి గ్రామీణ ప్రాంతంలో డాన్స్ శిక్షణ శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు విద్యార్థులు చదువుతో పాటు నృత్య కళల్లో కూడా ప్రతిభ కనబరచాలని ప్రోత్సహించారుఈ సమ్మర్ క్యాంప్లో క్లాసికల్ ఫోక్ వెస్ట్రన్ వంటి వివిధ నృత్య మెలుకువలు నేర్పించనున్నారు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారుఈ కార్యక్రమాన్ని క్రేజీ మాస్టర్ డాన్స్ ఇన్స్టిట్యూట్కు చెందిన కొరియోగ్రాఫర్లు నాగరాజు నాగేంద్ర వారి బృంద సభ్యులు నిర్వహిస్తున్నారుఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

ఎర్రుపాలెం,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సోమవారం మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా 76వ జన్మదిన కేకు ని మండల పార్టీ నాయకులు కట్ చేశారు.అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచారు.చంద్రబాబు నాయుడుకి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ 76 సంవత్సరాల వయసులో కూడా 27 ఏళ్ల యువకుడిలా రాష్ట్రం కోసం నిత్యం శ్రమస్తోన్న నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.తన విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడు చంద్రబాబు అని అన్నారు. అదేవిధంగా జమలాపురం,రేమిడిచర్ల, నారాయణపురం, భీమవరం, అయ్యవారిగూడెం, మామునూరు, గుంటుపల్లి గోపవరం,



మొలుగుమాడు తదితర గ్రామాల్లో చంద్రబాబు జన్మదిన వేడుకలు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వర రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు వు య్యూరు మల్లిక, నాయకులు జవ్వాజి భాస్కరరావు,వాసిరెడ్డి హనుమంతరావు, వాసిరెడ్డి శివకుమారి, గంగారపు కృష్ణారావు, వేముల వెంకటేశ్వరరావు, శీలం నాగిరెడ్డి, వీరమాచనేని వెంకటకృష్ణ,కొర్లపాటి శ్రీను,షేక్ లాలు,అజ్మీర వెంకటేశ్వర్లు,దేవరకొండ మోహన్రావు, పిన్నబోయిన రాజా,బెజ్జం సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# క్షణక్షణం.. భయం భయం

- ఆర్అండ్బీ రహదారి పొడవునా ఆక్రమణ పర్వం
- ప్రధాన కూడళ్లలోనూ రోడ్లపైనే వ్యాపారం
- నిత్యం ప్రమాదాలకు నెలవుగా మండల కేంద్రం
- తొలగించాలని నోటీసులిచ్చినా అక్రమం బేఖాతార్
- మళ్లీ మరోసారి మార్కింగ్ ఇచ్చిన

ఆర్అండ్బీ, మండల యంత్రాంగం

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:

మండల కేంద్రంలో డివైడర్, సెంట్రల్ లైటింగ్ తో కూడిన రెండు లైన్ల రాష్ట్రీయ ప్రధాన రహదారి...ఈ రోడ్డు రహదారులు మరియు భవనాలశాఖ (ఆర్అండ్ బి) ఇంజనీర్ల పర్యవేక్షణలో ఉంటుంది. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా ఆర్అండ్ బి ఇంజనీరింగ్ శాఖ మూడు కోట్ల వ్యయంతో మూడేళ్ల క్రితం రహదారి విస్తరణ పనులు చేపట్టింది. సుమారు కిలోమీటరు పైగా పోలీస్ స్టేషన్ సమీపంలో నుంచి, సాయిబాబా ఆలయం వరకు ప్రధాన రహదారి రెండు వైపులా సైడ్ డ్రైన్, మధ్యలో డివైడర్ తో పాటు సెంటర్ లైటింగ్ కూడా ఏర్పాటు చేశారు. మూడు కోట్ల వ్యయంతో ఆర్అండ్ బి ఇంజనీరింగ్ శాఖ చేపట్టిన రోడ్డు విస్తరణ అభివృద్ధి పనులు నిబంధనలకు విరుద్ధంగా లోపభూయిష్టంగా ఉన్నాయనే ఆరోపణలు అప్పట్లో బహిరంగ చర్చనీయాంశమయ్యాయి. అయినా ఆ శాఖ ఇంజనీర్లు ఎంత మాత్రం పట్టించుకోలేదు. ఇదిలా ఉండగా రోడ్డు విస్తరణ నిర్మాణ పనులు పూర్తి కావడంతోనే ప్రధాన రహదారి వెంట పలువురు డ్రైనేజీలను ఆక్రమించే పనిలో పడ్డారు. ఇంతే కాక అదే డ్రైనేజీలపై చిన్న చిన్న నిర్మాణాలను చేపట్టి అద్దెలకు కూడా ఇచ్చారు. రోడ్డును ఆక్రమించుకోవడం ఒక కోణం అయితే దానిపై అక్రమ వ్యాపారం మరో కోణంగా మారింది. ఒకరిని చూసి మరొకరు అక్రమం బాటనే పయనించడంతో చివరకు ప్రధాన రహదారి రెండువైపులా ఆక్రమణ చెరలో చిక్కుకుంది. అసలే రహదారి రాత్రింబవళ్లు నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం, పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు సరిహద్దు రాష్ట్రాలైన చత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల వరకు భారీ వాహనాలు సైతం అతి వేగంగా తిరుగుతుంటాయి. రోడ్డు ఆక్రమణల కారణంగా రెండు లైన్ల రహదారి చివరకు మండల కేంద్రంలో చాలా చిన్నగా తయారైంది. దీంతోపాటు మండలంలోని అన్ని మారుమూల గ్రామాల నుంచి ప్రజలు తమ అవసరాల కోసం మండల కేంద్రానికి చేరుకుంటారు. పత్తి, మిర్చి పంటల క్రయవిక్రయాల సమయంలో స్థానికులతో పాటు వలస కూలీలతో మండల కేంద్రం రద్దీగా ఉంటుంది. ప్రధాన కూడళ్ళయిన పాపకొల్లు క్రాస్ రోడ్డు, జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాల్లోకి వెళ్లే రహదారి కూడలి, చంద్రుగొండ క్రాస్ రోడ్డు కూడళ్ళు జనం రద్దీతో నిండిపోతాయి. దీనికి ప్రధాన కారణం రోడ్డు ఇరువైపులా ఆక్రమణకు గురికావడమే. దీని కారణంగా ప్రధాన రహదారిపై వేగంగా ప్రయాణించే



వాహనాలు అత్యవసర పరిస్థితుల్లో అదుపు తప్పడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పాపకొల్లు క్రాస్ రోడ్, జూలూరుపాడు గ్రామంలోకి వెళ్లే



కూడలిలో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మలుపుల్లో సైతం రోడ్డుపైనే వ్యాపారం చేస్తుండడంతో ఒక్కోసారి ట్రాఫిక్ కూడా అంతరాయం ఏర్పడుతుంది. మండల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు సైతం రోడ్డు ఆక్రమణలను వెంటనే తొలగించాలని పలుసార్లు నోటీసులు ఇచ్చినా అధికారుల ఆదేశాలను ఆక్రమణదారులు బేఖాతర్ చేస్తున్నారు. దీంతోపాటు రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్ రెయిలింగ్ ను సైతం కొందరు ఇష్టారాజ్యంగా తొలగించారు. ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ప్రత్యేక అవసరాన్ని గుర్తించి డివైడర్ మధ్యలో రాకపోకలు సాగించడానికి చిన్న మార్గాన్ని ఏర్పాటు చేస్తారు. కానీ ఈ నిబంధనలను ఉల్లంఘించి ప్రధాన రహదారిపై డివైడర్ను ఎక్కడపడితే అక్కడ రోడ్డు దాటేందుకు కొందరు దారులు ఏర్పాటు చేసుకున్నారు. వీరి నిర్వాకం కారణంగా పశువులు, మేకలు, గొర్రెలు వంటి మూగజీవాలు సైతం ఆ చిన్న మార్గాల్లో డివైడర్ను దాటుతున్నాయి. ఈ పరిస్థితులు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. ఒక్కోసారి భారీ వాహనాలు ఢీకొని మూగజీవులు నడి రోడ్డుపైనే చనిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. గత రెండు రోజుల క్రితం ప్రధాన రహదారి పక్కన నివాసముండే ఓ యజమాని ఇంటి ముందు కారు ప్రమాదానికి గురైన సంఘటన కూడా పరిశీలనలోకి తీసుకోవచ్చు. కొత్తగూడెం వైపు నుంచి వెళుతున్న లారీ ముందు వెళుతున్న ఆటోను తగలడంతో అదుపు తప్పిన ఆటో పక్కనే ఇంటి ముందు ఆపి ఉన్న కారును ఢీ కొట్టింది. ఈ సంఘటనలో పెను ప్రమాదమే తప్పినట్లయింది. ప్రధాన రహదారి ఆక్రమణ, అక్రమ వ్యాపారం, ప్రమాదాలు జరుగుతున్నా యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుందనే ఆరోపణలు చర్చనీయాంశంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం ఆర్అండ్ బి ఇంజనీరింగ్ శాఖతో పాటు, మండల పంచాయతీల యంత్రాంగం రోడ్డు ఆక్రమణలను గుర్తించేందుకు కొలతలు వేసి మార్కింగ్ ఇచ్చారు. కానీ గతంలో మాదిరిగానే ఈ పనులు కూడా తూతూమంత్రంగానే అధికారులు ముగిస్తారని జనం చర్చించుకోవడం విశేషం. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండల కేంద్రంలో రహదారి ఆక్రమణలను తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా, ప్రమాదాల నివారణకు శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# సేవా సమితి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం

- పాల్గొన్న ఏరియా జీఎం షాలేంరాజు

రుద్రంపూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో మహిళల సాధికారతను ప్రోత్సహించేందుకు నిర్వహించిన టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు బ్యూటీషియన్ కోర్సుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రుద్రంపూర్ లోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు, సేవా సమితి కొత్తగూడెం ఏరియా అధ్యక్షురాలు జి. మదురవాణి హాజరయ్యారు. సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, మహిళల అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలను సింగరేణి తరఫున అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను పొందడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించగలరని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా సేవా కోచ్లకు సేవా అధ్యక్షురాలు జి. మదురవాణి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు, సేవా అధ్యక్షురాలు జి. మదురవాణి, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, సేవా కార్యదర్శి అనిత, ఇతర అధికారులు, సేవా సభ్యులు, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.



# ఎస్సీ హాస్టల్లో ఎంపీడీవో తాళ్లూరి రవి తనిఖీ

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి సోమవారం ఆకస్మిత సందర్శించి తనిఖీలు నిర్వహించారు. వసతి గృహం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఆహారం విషయంపై ఆరా తీశారు. వసతి గదుల్లో విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, తలుపులు సక్రమంగా ఉన్నాయా, లేవా అని స్వయంగా పరిశీలించారు. వంట గదిలోని ఆహార పదార్థాలను కూడా పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారంతో పాటు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని ఆదేశించారు. దీంతోపాటు హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

ములకలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష ్యమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలోని పూసుగూడెం, సీతాయిగూడెం గ్రామాల్లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నరకం వడ్లకు క్వింటాలుకు ..500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు.అలాగే, కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యం ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ముఖ్యంగా తేమ శాతం విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఎస్. సుజాత, తహశీల్దార్ భాగ్యలక్షి ్మ,ఎంపీడీవో రామారావు,మండల వ్యవసాయ అధికారి అరుణ్ బాబు,ఎస్ఐ మధుప్రసాద్,ఏపీఎం రామ్



కుమార్, సర్పంచ్లు ధర్మ, రవి, ఆదిలక్ష్మి, సీసీలు ఉపేందర్, వెంకటేశ్వర్లు, చెన్నమ్మ, మాజీ సర్పంచ్ కారం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తా

**- రైతుకు మద్దతు ధర కల్పించడమే ప్రధాన లక్ష్యం**

**- దళారుల ఉచ్చులో పడి రైతులు ఆర్థికంగా నష్టపోవద్దు**

**- మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే**



**లక్ష్మీ దేవిపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** మొక్కజొన్న రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడమే ప్రధాన లక్ష్యమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు సరైన ధర కల్పించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో రెండు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. రైతులు తమ పంటను దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని సూచించారు. నియోజకవర్గంలోని రైతుల ఇబ్బందులను గమనించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ కేంద్రాలను మంజూరు చేయించామని పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా తూకం, నగదు చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ నియోజకవర్గ రైతాంగానికి ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తహసీల్దార్ శిరీష, ఆర్ఐ కృష్ణ, హరీష్, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మిపతి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, స్థానికులు రాంబాబు, లక్ష్మణ్, కళ్యాణి, పాషా, తహసీల్దార్, చింటూ, నూనావత్ గోవిందు, మిర్యాల రాము, ప్రసాద్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన్నలు...

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కార్పొరేషన్లోని 60 డివిజన్ లో అంగన్వాడీ సెంటర్స్ లో కార్పొరేటర్ భీమ శ్రీవల్లి ఆధ్వర్యంలో పిల్లలకు సామూహిక అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం నిర్వహించి పిల్లలకు పలకలు బలపాలు, అన్నప్రాసన్న, పిల్లలకి కొత్త దుస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శారద, హబ్ టీం నుండి జహీద, అంగన్వాడీ టీచర్స్ రాజేశ్వరి, శారద, భాగ్యలక్ష్మి, భవాని, లక్ష్మి, డ్వాక్రా అధ్యక్షురాలు గొర్ల రాజేశ్వరి, ఆశ వర్కర్స్ నిరోషా, లత, హెల్పర్స్ పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వారోత్సవాలు

**- ప్రముఖ ఎస్టీ, ఎస్సీ నాయకులకు ఘన సన్మానం...**



**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన లక్ష్మీదేవిపల్లి మండలంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా ధర్మా పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల నుంచి విచ్చేసిఎస్టీ, ఎస్సీ కుల సంఘ నాయకులకు, విద్యావేత్తలకు, సంఘ సంస్కర్తలకు, తెలంగాణ దళిత ఉద్యమకారులకు, ఎన్జీవోస్ కి, సామాజిక సేవ నాయకులకి, దళిత మహిళ నాయకురాళ్ళకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశాన్ని నిలబెట్టిన గొప్ప మేధావి, సంఘసంస్కర్త అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగం ద్వారానే మనకు స్వేచ్ఛ, స్వాతంత్రం, సమానత్వం, మానవ హక్కులు లభించాయని పేర్కొన్నారు. అంబేద్కర్ కొందరి వాడు కాదు, తాను అందరివాడు అని ఈ సందర్భంగా వారిని కొనియాడారు. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని వివిధ సేవా రంగాల్లో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు తమ వంతు సేవలందిస్తున్నటువంటి వారికి అలాగే కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన మహిళా మణులకు, తెలంగాణ ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన దళిత, గిరిజనుల కుల సంఘ నాయకులకు. భారతీయ జనతా పార్టీ వారి సేవలను గుర్తించి వారికి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.

## ప్రజావాణిలో ప్రజా వినతులకు ప్రాధాన్యం...

**- తక్షణ పరిష్కారానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాలు**

**కొత్తగూడెం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్తో కలిసి ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలను, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వెంటనే పరిష్కరించగల అంశాలను అక్కడికక్కడే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదులోని మూల సమస్యలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు.ప్రజలు తమ వినతులను పూర్తి వివరాలతో పాటు అవసరమైన ఆధార పత్రాలతో సమర్పిస్తే పరిష్కార ప్రక్రియ వేగవంతమవుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి ఫిర్యాదుకు సమర్థవంతమైన పరిష్కారం అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. భద్రాచలంలో నివాసముంటున్న జనగాం సుజల, చర్ల మండలం లింగాపురం గ్రామానికి చెందిన కొంగూరి పల్లవి, చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నివాసముంటున్న కొమరం భద్రయ్య, పాల్వంచకు చెందిన మంగళగిరి నాగమ్మ, జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామ శివారులో నివాసముంటున్న గుగులోత్ రాందాస్ తమ విజ్ఞప్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఆన్లైన్ సేవలు పారదర్శకంగా ఉండాలి

**- అంగన్వాడీలకు మొబైల్ పంపిణీలో ఎమ్మెల్యే కూనంనేని..**

**లక్ష్మీ దేవిపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**



అంగన్వాడీ కేంద్రంలో ఆన్లైన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ దేవి పల్లి మార్కెట్ యార్డులో పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు... ప్రతి అంగన్వాడీ టీచర్ ఆయా కేంద్రాల్లో సేవలను కచ్చితంగా ఆన్లైన్ చేసి పై అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఆహారం తల్లులకు రేషన్ సరుకులు సక్రమంగా ఇచ్చేందుకే ఈ ఆన్లైన్ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. కొన్ని యాప్స్ అమల్లోకి తీసుకురావడం వల్ల ప్రభుత్వమే టీచర్లకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వటం జరిగిందని ప్రతి ఏరియాలో నెట్ సౌకర్యం ఉన్నందున ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని అన్నారు. మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని మీ సమస్యలకు పరిష్కారం చేస్తానని అన్నారు మారుమూల గ్రామాల్లో ఇంకా అంగన్వాడీ కేంద్రాలు స్థల సమస్య వల్ల కొలిక్కి రాలేదని వాటిని కూడా త్వరగా పరిష్కారం చేసి అన్ని అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సిడిపిఓ లను ఆదేశించారు. ఈ సందర్భంగా లక్ష్మీ దేవి పల్లి సెక్టార్ కొత్తగూడెం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ, కొత్తగూడెం సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## లంబాడీ సంస్కృతి ప్రతిబింబించే ఐడీఓసీలో విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో లంబాడీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విగ్రహాలను ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన లంబాడీ గిరిజన తెగకు ప్రత్యేకమైన ఆహార్యం, భాష, విశిష్టమైన సంస్కృతి ఉందన్నారు. జిల్లా అభివృద్ధిలోనూ, అస్తిత్వంలోనూ ఈ తెగ ప్రధాన పాత్ర పోషిస్తోందని గుర్తుచేశారు.అయితే, నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రభుత్వ కార్యాలయాలు అన్ని వర్గాల ప్రాతినిధ్యానికి నిలయంగా ఉండాలని, కానీ అక్కడ లంబాడీ సంస్కృతిని చాటిచెప్పే గుర్తులు లేకపోవడం నిరాశ కలిగిస్తోందని పేర్కొన్నారు. ఐడీఓసీ ప్రాంగణంలోని సుందరీకరణలో భాగంగా లంబాడీ మహిళా సంప్రదాయ దుస్తులు, సంప్రదాయ నృత్యం (లంబాడీ నృత్యం) ప్రతిబింబించే విగ్రహాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాకు వచ్చే సందర్శకులకు ఇక్కడి గిరిజన వైవిధ్యం తెలిసేలా ప్రాముఖ్యత కల్పించాలని.జిల్లా అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి, గిరిజన సంస్కృతిని గౌరవించేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

**- విద్యార్థులకు స్నాతకోత్సవ పట్టాలు అందజేసిన డాక్టర్ రాఘవేంద్ర**



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ జి.రాఘవేంద్ర స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి గ్రాడ్యూషన్ డే ను ఘనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ కే.జి. విద్యార్థులు స్నాతకోత్సవ వేషాధారణలో వేదికపై వారు హుషారుగా పట్టాలు అందుకున్నారు. కిండర్ గ్రాడ్యుయేట్స్ ఆట, పాటలతో ప్రాంగణం అంతా పండుగను తలపించేలా అందరిని ఆనందపరిచారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.రాఘవేంద్ర మాట్లాడుతూ.. కె.జి. విద్యార్థులలో ఈ గ్రాడ్యుయేషన్ నూతన ఉత్సాహం కలిగిస్తుంది. నర్సరీ, ఎల్.కే.జి, యు.కే.జి. తరగతులను పూర్తి చేసుకొని మొదటి



తరగతిలో అడుగు పెట్టబోతున్న కే.జి. విద్యార్థులందరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. డైరెక్టర్ కె.శ్రీధర్ రావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులే పిల్లలకు మొదటి ఉపాధ్యాయులు అని, వారు తమ పిల్లల కోసం ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించాలని, పిల్లలు అడిగే వివిధ ప్రశ్నలకు మనం ఎంతో ఓపికగా సమాధానం చెప్పాలని కోరారు దానివలన చిన్నారులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువుతోపాటు అన్ని రంగాలలో ముందుంటారంటూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుండే వారి పనులు వారు చేసుకునేలా సూచించాలని కోరారు. విద్యార్థుల సర్వతో ముకాభివృద్ధి ధ్యేయంగా ప్రణాళికలతో కూడిన భోదన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డైరెక్టర్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 36వ డివిజన్‌లో సైడ్ డ్రైనేజీకి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు



**ప్రభాతవార్త గాంధీ చౌక్ ఏప్రిల్ 20:** 36వ డివిజన్లో గాంధీచౌక్ సాయిబాబా గుడి ఆర్చి నుండి ఈగ పూర్ణ షాపు వరకు మున్సిపాలిటీ సాధారణ నిధుల తో సైడ్ డ్రైనేజీ నీ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు వజ్రపు చక్రపాణి, వజ్రపు మోహన్, వందనపు హరికృష్ణ, వందనపు జగన్నాథం, శ్రీరంగం శ్రీహరి, ఊర్ల సాంబ, యక్కుల సత్యం, అనంతల పురుషోత్తం, డివిజన్ సెక్రెటరీ వెల్లుట్ల కృష్ణ కార్పోరేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ మరియు డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..
- ఖమ్మం 44వ డివిజన్ లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**గాంధీచౌక్,ప్రభాతవార్త,ఏప్రిల్ 20:** నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షి స్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వారం ప్రారంభం

- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ
- ఏప్రిల్ 20 నుండి 26 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- 166 హాస్టళ్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ శానిటేషన్ డ్రైవ్
- ఫీల్డ్ స్థాయిలో విస్తృతంగా పర్యవేక్షణ చేసిన అధికారులు
- విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రతపై ప్రత్యేక దృష్టి



**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "సంక్షేమ వారం" కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. వెల్ఫేర్ వీక్ కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లాలోని హాస్టల్స్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, రెసిడెన్షియల్ గురుకులాలకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా, ఇన్చార్జులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి రోజు సోమవారం సంబంధిత అధికారులు ఫీల్డ్ స్థాయిలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించి కిచెన్, శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా 166 హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు , రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ శుభ్రత కార్యక్రమం విజయవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఏఈ, డిఈలు, ఎంపీడీవోలు ప్రత్యక్షంగా పాఠశాలలను సందర్శించి పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల పరిసరాలను పరిశీలించి, శుభ్రత స్థాయిని తనిఖీ చేయడంతో పాటు కామన్ డైట్ అమలు పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శానిటేషన్ ప్రాముఖ్యతను వివరించి, పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. వెల్ఫేర్ వీక్ లో భాగంగా ఏప్రిల్ 21న వెల్ఫేర్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, ఏప్రిల్ 22న హాస్టల్స్ కు ఉన్న చిన్న పాటి మరమ్మతులు చేపట్టడం, ఏప్రిల్ 23న తల్లి దండ్రులు ఉపాధ్యాయుల సమావేశం, ఏప్రిల్ 24న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఏప్రిల్ 25న విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు, ఏప్రిల్ 26న బడి బాట కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థులకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.




## జిల్లా లోని మండల, పట్టణ,గ్రామ, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం..

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:**



జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా ,సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియోజక వర్గాల వారీగా కో ఆర్డినేటర్ లగా పలువురిని నియమించారు. ఖమ్మం నియోజకవర్గానికి చక్కిలం రాజేశ్వరరావు, పాలేరు నియోజకవర్గానికి బి యం వినోద్ కుమార్, మదిర నియోజకవర్గానికి నాగసేతారాములు, వైరా నియోజకవర్గానికి కోటూరి మానవతారాయ్, సత్తుపల్లి నియోజకవర్గానికి దైదా రవీందర్ లను నియమించారు. టి పి సి సి ఆదేశానుసారం మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ లకు సహకరించి కమిటీ నియామకాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు.

## పువ్వాడ అజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాటేటి కిరణ్

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,ఏప్రిల్ 20:**



మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ 60వ జన్మదిన వేడుకలు మమత హాస్పటల్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తొలుత భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి మమత హాస్పిటల్ ఆవరణంలోనికి చేరుకొని తీళిళీ ఖమ్మం పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ మాజీ మంత్రివర్యులకి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## టి డి పి జాతీయ నాయకులకు సన్మానం

**ఖమ్మం అర్బన్, ఏప్రిల్20(ప్రభాత వార్త ) :** తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులకు రాష్ట్ర టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. సోమవారం హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీలో స్థానం పొందిన పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు కి జాతీయ అధికార ప్రతి నిధులుగా నయమితులైన నన్నూరి నర్సిరెడ్డి, తిరునగరి జోష్ణ గని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో మందూరి సాంబశివరావు తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్త సీతయ్య, వడ్డె.విజయ్, మహిళా నాయకురాలు చలసాని ఝాన్సీ, రాణి, వాసిరెడ్డి స్వాతి, చెరుకూరి చలపతిరావు, బానోత్ చిట్టిబాబు నాయుడు, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కాలువలతో రైతులకు నష్టం జరగనివ్వం

**- కాలువ పనులపై మరోసారి రీసర్వే నిర్వహించాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:**

పినపాకనియోజకవర్గ పరిధిలోని బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర ప్రాంత రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోఇరిగేషన్ శాఖకు చెందిన డీఈ, ఏఈలు లతో పాటు ఇతర అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. సీతారామ ప్రాజెక్ట్ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న డిస్ట్రిబ్యూటరీ కాలువల వల్ల తమ సాగు భూములు కోల్పోతామని రైతులు ఆందోళన పడవద్దు అన్నారు.రైతుల భూములు నష్టపోకుండా ఉండేలా తక్షణమే కాలువ పనులపై మరోసారి రీ సర్వే నిర్వహించాలని అన్నారు.సర్వే సమయంలో రైతులతో నేరుగా



మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేస్తూ, అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి ఎకరానికి సీతారామ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందడమే ప్రభుత్వ లక్ష్యమని, అయితే ఆ ప్రక్రియలో రైతులకు ఎక్కడా అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.రైతుల పొలాలు కాపాడుతూనే సాగునీటి సౌకర్యం కల్పించేలా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు భూమి పూజ

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం మణుగూరు మున్సిపాలిటీలో పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు శంకుస్థాపన చేసి మండలం లోని తోగ్గూడెం గ్రామంలోఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీ వో పి వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, గణేష్ రెడ్డి, ఐఎన్టీయూసీ రాష్ట్ర



నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ మడకం కృష్ణ, కురం రవి, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన తహసిల్దార్

**పినపాక, ప్రభాతవార్త,ఏప్రిల్ 20:** మండల పరిధిలోని ఐలాపురంలో



గల కస్తూరిబా బాలికల పాఠశాలను తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి సోమవారం సందర్శించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హాస్టల్ లోని సౌకర్యాలు, విద్యార్థినుల వసతి, ఆహార నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను అయన స్వయంగా పరిశీలించారు. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థినులకు వసతి భోజన సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.

## పినపాక ఏజెన్సీలో నిరంతర విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**- విద్యుత్ శాఖ అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:**

పినపాక ఏజెన్సీలో నిరంతర విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తోందని, ఎండాకాలంలో లోవోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గాలివానల వల్ల చెట్లు విరిగి పడటం లేదా విద్యుత్ వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురైతే యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యుత్ లైన్ల నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు ఉదయం 10



గంటలలోపే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తీవ్ర ఎండల కారణంగా మధ్యాహ్నం వేళల్లో విద్యుత్ నిలిపివేస్తే వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడే అవకాశముందని, అందుకే పనుల సమయాన్ని అనుకూలంగా మార్చుకోవాలని అన్నారు.నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల ఏఈలు, ఏడీఈలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి, సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో భద్రాచలం డివిజన్ విద్యుత్ శాఖ డి.ఈ. జీవన్ కుమార్, ఏ.డి.ఈ. ఉమామహేశ్వరరావు, ఏ.ఈ. లారెన్స్, ఆయా మండలాల ఏ.ఈలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 20:**



మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన గుండారపు సమ్మక్క(52) తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. తలలో రక్తం గడ్డ కట్టడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించింది.వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మక్కకు వైద్యం చేయించుకోవడానికి అవసరమైన డబ్బు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది బాధిత కుటుంబం.కూలి పనికి వెళ్తేనే కుటుంబం గడిచే పరిస్థితి ఉండటంతో ఖరీదైన వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకొన్న జనం కోసం మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బాధిత కుటుంబ సభ్యులకుపది వేల రూపాయలను సహాయంగా అందించారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు వేముల భాస్కర్,బండారు సురేష్,ఎస్ కె అజారుద్దీన్ తదితరులు పాల్గున్నారు.

## మణుగూరు రేగులగండి చెరువు వద్ద ఇనుప ముళ్ళకంచె ఏర్పాటు చేయాలి

- పినపాక ఎమ్మెల్యే పాయంకు ఐఎఫ్‌టీయూ నాయకులు వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 20:**

మణుగూరు మండలం రేగుల గండి చెరువు వద్ద ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, ఇనుప ముళ్ళకంచె ఏర్పాటు చేయాలనికోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో సోమవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు,మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్ కు, మణుగూరు ఏరియా సింగరేణి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.మణుగూరు రేగుల గండి చెరువు చుట్టూ ప్రతిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,మణుగూరు ప్రాంతంలోని చుట్టూ కొండలు, చుట్టూ దట్టమైన అడవి, సెలయేర్లు ప్రకృతి అందాలతో అలరారే రేగుల గండి చెరువు వద్దకు వేసవికాలంలో చుట్టుపక్కల గ్రామాల నుండి యువకులు, పిల్లలు ఈతకు, విహారానికి పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో చెరువు లోతు, సుడిగుండాలు, పట్టులేని ఒడ్డు కారణంగా ఈత రాక అనేకమంది ప్రాణాలు కోల్పోవడం మమ్మల్ని తీవ్రంగా కలచివేస్తోందని,గత రెండేళ్లలోనే అనేకమంది మృత్యువాత పడ్డారు. దీనివల్ల అనేక కుటుంబాలు తమ బిడ్డలను కోల్పోయి శోకసంద్రంలో మునిగిపోయాయి తాజాగా ఈ చెరువు వద్ద నక్క హర్షవర్ధన్ అనే ప్రైవేటు పాఠశాల విద్యార్థి తోటి విద్యార్థులతో సరదాగా ఈతకు వెళ్లి ఈత రాక ప్రమాదవశాత్తు చెరువులో మునిగి చనిపోయాడని తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చాడని,భౌతిక కాయాన్ని వెలుగు



తీయటానికి కూడా పోలీసులు, ఎల్ డి ఆర్ ఎఫ్ దళాలు, గజ ఈతగాడు కూడా ఎంతగానో శ్రమించాల్సి వచ్చిందని,ఈ సంఘటనతో మణుగూరు ప్రాంత ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారని, ప్రభుత్వం అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి చెరువు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రహదారుల వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని,చెరువులోకి దిగిన ఈత వచ్చిన వారు కూడా ఎందుకు మృత్యువాత పడుతున్నారో అధ్యయనం చేయాలని,ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ,దీంతోపాటు వేసవి సెలవుల్లో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించనున్న నేపథ్యంలో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా నీటిపారుదల శాఖ,మండల విద్యాశాఖ పోలీసులు సమన్వయంతో సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు మైనర్లు వాహనాలు నడపకుండా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాసర్ పాష, కొడెం రాధా, పర్సిక రమణ, సున్నం భూలక్ష్మి, ఐ ఎఫ్ టి యు కార్యకర్తలు చల్ల కాంతారావు, బి రాజ్ కుమార్, ఆర్ శ్రీకాంత్ ,పి వెంకట్రావు, ఎండి లాల్ మొహమ్మద్, పి శ్రీనివాసరావు డి దేవేందర్ ,నరసయ్య, అంగోత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ సినిమాకు క్లాప్ కొట్టినాట్ ఆర్‌జెసి కృష్ణ

**ఖమ్మం ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**



ఫణి శర్మ దర్శకత్వం లోఆర్జేసి కళాశాల పూర్వ విద్యార్థి భరద్వాజ్ నటించిన బ్లాక్ సినిమా షూటింగ్ ను నగరంలోని బి. కె.బజార్ ఆంజనేయ స్వామి దేవస్థానంలో సినిమా పోస్టర్ ను ఆవిష్కరించి క్లాప్ కొట్టి ప్రారంభించిన ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ .ఈకార్యక్రమంలో సీతారామ శాస్త్రినగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు

ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఇల్లందు పట్టణంలో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు, అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, ప్రజలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ, 76వ ఏట అడుగుపెడుతున్న నారా చంద్రబాబు నాయుడు



ఆయురారోగ్యాలతో నిండిన నూరేళ్లు జీవించాలని ఆకాంక్షి ంచారు. ఆయన 28 ఏళ్ల వయసులోనే మంత్రిగా బాధ్యతలు స్వీకరించి, సుమారు 9 సంవత్సరాలు 9 నెలలు ముఖ్యమంత్రిగా, 13 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా రాష్ట్రానికి సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు.తన దూరదృష్టి, విజన్‌తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా చంద్రబాబు నాయుడు నిలిచారని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలిపి, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.ప్రస్తుత రాజకీయ నాయకులకు ఆయన ఓర్పు, క్రమశిక్షణ ఆదర్శమని, రాబోయే కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చి, చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, దాసరి గోపాలకృష్ణ, చిలిమల బాబు, రవి, దేవరకొండ నవీన్, కామ ప్రణయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలోకి 20 కుటుంబాల చేరిక

ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

ఇల్లందు మండలం చెక్‌పోస్ట్ రొంపేడు గ్రామంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలోకి 20 కుటుంబాలు చేరాయి. ఈ కార్యక్రమం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ మండల నాయకుడు గుర్రం యాదగిరి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి పొడుగు నరసింహారావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.గుర్రం యాదగిరి మాట్లాడుతూ మాస్‌లైన్ రాజకీయాలు నచ్చక మాతృ సంస్థ అయిన సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు, కార్మిక సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ రాజకీయాల ద్వారానే సాధ్యమని నమ్ముతున్నామని పేర్కొన్నారు. దేశంలో విప్లవం విజయవంతం కావాలంటే విప్లవ పార్టీలన్నీ ఏకం కావాల్సిన అవసరం



ఉందని, అది న్యూడెమోక్రసీతో సాధ్యమవుతుందని అన్నారు.ఈ సందర్భంగా విజయ్, నాగేష్, భూక్యా రమేష్, భూక్యా కిషన్, భూక్యా శంకర్, బొజ్జ రాజా, బాపనపల్లి శేషగిరి, గుర్రం రాంబాబు తదితరులను పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు చిన్నస్వామి, వేంపల్లి వెంకటేశ్వర్లు, ధనుంజయ్, తొగర సామెల్, కొండ్రు సురేష్, అబ్బయ్య, రొంపేడు ఉపసర్పంచ్ చందర్, వార్డు సభ్యురాలు భూక్యా లక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు

**- పాఠశాలలో పారిశుద్ధం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి**

**- జిల్లా కలెక్టర్ అంకిత్**

టేకులపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు జిల్లా కలెక్టర్ అంకిత్ టేకులపల్లి మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను సందర్శించి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వంట తయారీ ప్రక్రియను తనిఖీ చేసి, విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వంటకు ఉపయోగించే సరుకుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.పాఠశాల పరిసరాలలో పారిశుద్ధం పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అన్నారు .ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్‌ను పరిశీలించిన కలెక్టర్, అది ఎప్పుడు ఏర్పాటు చేశారో, గత రెండు సంవత్సరాలుగా ఎందుకు వినియోగంలో లేదో సంబంధిత అధికారులను ప్రశ్నించారు. దీనికి అధికారులు పాఠశాలలో త్రీఫేస్ విద్యుత్ సరఫరా సమస్య ఉండటంతో ప్లాంట్‌ను ఉపయోగించలేకపోతున్నామని వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తక్షణమే త్రీఫేస్ కరెంట్ సమస్యను పరిష్కరించి ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.అనంతరం టేకులపల్లి మండలం నంద్యా తండాలోని ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సదుపాయాలు, మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని



మరుగుదొడ్లను పరిశీలించి రోజువారీ శుభ్రత నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని , పాఠశాలలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలని, సంబంధిత సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత పనులు



నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైనింగ్ హాల్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేసి, నిర్దేశిత మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు.స్టోర్ రూమ్‌లో ఉంచిన కూరగాయలను పరిశీలించిన కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తాజా కూరగాయలను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. కూరగాయలను నేలపై ఉంచడంపై వార్డెన్‌ను ప్రశ్నించి, వెంటనే ర్యాక్‌లు ఏర్పాటు చేసి శుభ్రంగా నిల్వ చేయాలని సూచించారు.విద్యార్థులకు ఎల్లప్పుడూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్, తాసిల్దార్ వీరభద్రం, ఎంపీ ఓ గణేష్ గాంధీ, ఏవో అన్నపూర్ణ, ప్రిన్సిపల్ రవీంద్ర, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించండి

**- సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ**

గుండాల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



పీడిత ప్రజల ఆశాజ్యోతి సిపి ఐ(ఎంఎల్) పార్టీ ఏప్రిల్ 22న ప్రపంచ కమ్యూనిస్టు నాయకుడు లెనిన్ జయంతి రోజున భారతదేశంలో ఆవిర్భవించిందని మండలంలోని గ్రామ గ్రామాన పార్టీ జన్మదినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి అరెం నరేష్ పిలుపునిచ్చారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న సిపిఐ (ఎంఎల్) ఆవిర్భవించి దున్నేవానికి భూమి కావాలని, మనిషిని వేరొక మనిషి దోచుకోకూడదని అసమానతలు లేని సమాజం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని, ఈ పోరాటాలలో అనేకమంది తమ విలువైన ప్రాణాలు పేద ప్రజల కోసం రక్తతర్పణ చేశారని అన్నారు. అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ గ్రామ గ్రామాన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అనేక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా, మండల నాయకులు గుండాల సర్పంచ్ కొమరం సీతారాములు, పర్శక రవి, యాసారపు వెంకన్న, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణన్న, ఇసం మంగన్న, మానాల ఉపేందర్ ,బానోతులాలు, తాటి రమేష్, కల్తి నరసింహారావు, భూఖ్య వెంకన్న, దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సమ్మర్ డాన్స్ క్లాసుల ప్రారంభం

**- ఇల్లందులో ఆకట్టుకున్న వేడుక**

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎమ్మార్జీ



నారాయణ స్కూల్‌లో వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 56 రోజుల మెగా సమ్మర్ డాన్స్ క్లాసులు అంగరంగ వైభవంగా ప్రారంభమై చూపరులను ఆకట్టుకున్నాయి. మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, 22వవార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్,13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య, ఎమ్మార్జీ నారాయణ ప్రిన్సిపాల్ ఓ శ్రీను చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో పిల్లలు తమ ప్రతిభను వెలికితీసుకుని సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు ఇటువంటి శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. నేటి నుండి సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఈ 56 రోజుల సమ్మర్ స్పెషల్ క్యాంప్‌లో పేద, మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండేలా కేవలం ..999 ఫీజుతో నాణ్యమైన డాన్స్ శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభ వేళ సందడి వాతావరణంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పిల్లలు వేసవి కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా ఉండి కళలపై దృష్టి పెట్టాలని తల్లిదండ్రులను కోరారు. కడారి వెంకటేష్, సాయి మాస్టర్ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుందని, ఈ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులతో జూన్ 14న ఘనంగా డాన్స్ షో నిర్వహించి ప్రతి విద్యార్థికి షీల్డ్, సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు 8374579497, 7989163958, 9030099139 నంబర్లకు సంప్రదించి తమ పిల్లలను నమోదు చేయించుకోవాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ హృప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడి నిర్మాణం పూర్తి అయిన 25 ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు సొంత ఇల్లు కలిగి ఉండాలనే లక్ష ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.



ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ముందుగా దమ్మపేట రైతు వేదికలో అంగన్ వాడి టీచర్లకు ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన మొబైల్ ఫోన్లను 134 మంది టీచర్లకు జారె చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమానికి అంగన్వాడి సేవలు ఎంతో కీలకమని వారికి సాంకేతిక సదుపాయాలు అందించడం ద్వారా అంగన్వాడి టీచర్లు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించగలరని డిజిటల్ సేవల వినియోగంతో లబ్ధిదారులకు వేగవంతమైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్రెడ్డి, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి, నియోజకవర్గ హౌసింగ్ పరిశీలకులు జి రాము, ఐసిడిఎస్ అధికారులు హౌసింగ్ అధికారులు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కక్కిరాల రమేష్, రావు గంగాధర్ రావు, చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):
ఉపాధి హామీ పథకం వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణా రైతు సంఘం రాష్ట్ర నాయకులు కె పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు



ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో పుల్లయ్య మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని పునరుద్ధరించాలని, వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ చట్టాన్ని రద్దు చేయాలనీ, ఉపాధి హామీ కార్మికులకు యాప్ ఆధారిత రెండు సార్లు మస్టర్లు వేసే పద్ధతి తీసేయాలనీ, సమ్మర్ అలవెన్సులు చెల్లించాలని, పని ప్రదేశంలో మంచినీళ్ళు, టెంటు, మెడికల్ కిట్, పనిముట్లు ఏర్పాటు చేయాలనీ, 200ల రోజుల పనిదినాలు కల్పించాలని, రోజు కూలీ రూ. 600లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు సోడెం ప్రసాదు, రైతు సంఘం నాయకులు మడకం నాగేశ్వరావు, మాడి నాగేశ్వరావు, మడకం రాజబాబు, మడకం సత్యవతి, కాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):
ఈ నెల 23 నుంచి 25 వరకు జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు సందర్భంగా 23 వ తేదీ గురువారం నిర్వహించే ప్రారంభ సభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు



మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలు పై నిరంతరం నిలబడి పోరాడుతూ, వ్యవసాయ రంగాన్ని రక్షి ంచుకోవడానికి కృషి చేస్తున్న అఖిల భారత కిసాన్ సభకి అనుబంధం గా తెలంగాణ రైతు సంఘం పనిచేస్తుందని అన్నారు. ఈ మహాసభల్లో అశ్వారావుపేట నియోజకవర్గం సమగ్రాభివృద్ధే లక్ష ్యం గా తెలంగాణ రైతు సంఘం పలు తీర్మానాలను ప్రవేశపెడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కొక్కెర పాటి పుల్లయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు సోడెం ప్రసాద్ లు పాల్గొన్నారు.

# 30 మందికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరి కాబడిన చెక్కులను 30 మంది లబ్ధిదారులకు స్థానిక ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా జారె మాట్లాడుతూ ప్రజలు అత్యవసర వైద్య చికిత్సల సమయంలో ఆర్థిక ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈపథకాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రభుత్వానికి ముఖ్యమని నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, కోలా లక్ష్మీ ్మనారాయణ, మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు, కాంప్లెక్స్ హెచఎం హరిత, షహీనాబేగం, కొండలరావు, వీరేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా మాదినేని

తల్లాడ, ఏప్రిల్ 20, (ప్రభాతవార్త
రైతు సంఘం జిల్లా అధ్యక్షుడిగా మాదినేని రమేష్, ప్రధాన కార్యదర్శిగా





బొంతు రాంబాబు ఎన్నికయ్యారు. సోమవారం తల్లాడలో జరిగిన జిల్లా మహాసభ ముగింపు అనంతరం కార్యవర్గాన్ని ప్రకటించారు.

# రైతు రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేపించుకోవాలి

దమ్మపేట, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):
మండలంలోని ప్రతి ఒక్క రైతు రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 11,200 మంది రైతులకు గాను 8200 మంది రైతులు మాత్రమే రైతు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అన్నారు. ఈ రైతు రిజిస్ట్రేషన్ అనేది ప్రతి ఒక్క పథకానికి ముఖ్యంగా పీఎం కిసాన్ ఎరువుల విక్రయాలు, ఇతర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు రైతు రిజిస్ట్రేషన్



అనేది తప్పనిసరి అని అన్నారు. కావున ప్రతి ఒక్క రైతు యొక్క రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లేనియెడల పథకాలు వర్తింపు నిలుపుదల అవుతుందని కావున మిగిలిన వారందరూ రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఓ విజ్ఞప్తి చేశారు.




# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

దమ్మపేట రూరల్ ఏప్రిల్ 20 (ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గద్దిపాటి సత్యం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో భోగి సత్యం, నాయుడు సుబ్బారావు, చిర్ర ధర్మారావు, పానుగంటి రామారావు, కృష్ణమూర్తి, చక్రవప్రసాద్ దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సాహిత్య విత్తులు నాటడం అభినందనీయం

## కలికలు పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):
విద్యార్థులలో సాహిత్య విత్తులు నాటడం కవిత లల్లించడం, కథలు వ్రాయించడం వాటిని పుస్తకాలు గా తీసుకురావడం ఎంతో అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు సంపాదకత్వంలో వెలువడిన విద్యార్థుల కవిత్వం "కలికలు" పుస్తకాన్ని స్థానిక శాసన సభ్యులు జారె ఆదినారాయణ సోమవారం ఆవిష్కరించారు. ఎంఇఓ ప్రసాదరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ ఆవిష్కరణలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కాలపు పిల్లలు సెల్ఫోన్లో గడపకుండా సాహిత్యం వైపుకు మళ్లించడం అనేది అత్యంత విలువైన సామాజికాంశమని ఈ పనిని ప్రభాకరాచార్యులు ఎంతో ఉన్నత వ్యక్తిత్వంతో చేపట్టారని అన్నారు. ఇంతటి విలువైన పుస్తకాన్ని తనకు అంకిత మివ్వడం తనపై మరింత బాధ్యతను మోపినట్లయిందని అన్నారు. ఇటీవల నిర్వహించిన శతాధిక బాలకవి సమ్మేళనం కార్యక్రమం తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదైనది. సంస్థ పంపిన ధృవీకరణ పత్రాన్ని, జ్ఞాపికను మండలవిద్యాధికారికి బహూకరించారు.

**సిద్ధాంతపు సాత్విక్ ను అభినందించిన ఎంఎల్ఎ జారె:**
అశ్వారావుపేట కు చెందిన ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు కుమారుడు సిద్ధాంతపు సాత్విక్ సాయి కుమారాచార్యులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 470 కి గాను 466 మార్కులు సాధించి తెలంగాణ స్టేట్ 4వ ర్యాంకు సాధించగా సాత్విక్ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాత్విక్ పట్టుదలతో చదివి విజయాన్ని సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని రెండవసంత్సరంలో కూడా ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, కాంప్లెక్స్ హెచఎం హరిత, షాహీనాబేగం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## జననివాసా ప్రదేశంలో డంపింగ్ యార్డ్ నిర్మించడం విరమింప చేసుకోవాలి

**వైరా, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
వైరా మున్సిపాలిటీ 15వ వార్డు పరిధిలో సిద్దిపూడి గ్రామానికి అతి సమీపంలోని డంపింగ్ యార్డ్ ఏర్పాటు ను నిలిపివేయాలని 15వ వార్డు కౌన్సిలర్ నల్లమోతు శైలజ ఈరోజు ఖమ్మం కలెక్టరేట్ గివెన్ గ్రీవెన్స్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అక్కడ ప్రదేశానికి అతి దగ్గరగా 250 మీటర్ల దూరంలో సూపర్ స్కూలు 200 మంది పిల్లలతో ఉన్నది అలాగే



ఈ ప్రదేశం చుట్టూ జననివాసాలు ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్నారు అది ఒక ఇంటరెస్ట్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో డంపింగ్ యార్డ్ నిర్మించటం సరి అయినది కాదు. అలాగే అక్కడ డంపింగు యాడ్ నిర్మించిన సో స్కూలు పిల్లలు ప్రక్కన నివాసం ఉంటున్న పిల్లవారు అనేక రోగాలకు బారినబడి ఇబ్బందులకు గురి అవుతారని అలాగే డంపింగ్ యార్డ్ వల్ల నీటి కాలుష్యం కూడా బావులలో అవుతాయని వారన్నారు. ఇట్టి ప్రదేశానికి వెళ్లాలంటే ఎన్ ఎస్ పి కాలువ మీద దారి ఉన్నది ఈ దారికి ఇరువైపులా పంట పొలాలు అనేకము ఉన్నాయి పంట పొలాలకు వెళ్లి రైతులు ఇబ్బందులకు గురి అవుతుంటారు కావున డంపింగ్ యార్డ్ ను మరియొక ప్రదేశానికి మార్చాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ది ద్దిపూడి శాఖ కార్యదర్శి మాచర్ల నాగభూషణం నల్లమోతు సురేష్, కొత్త రాయుడు చెరుకుమల్లి సురేష్ పొన్నం నరేష్, అమర్లపూడి అఖిలు, అమరలపూడి రూబేను, గుజ్జర్లపూడి ఏసోబు ,గుజ్జర్లపూడి బాలశౌరి,న నరేష్ , తదితరులు పాల్గొన్నారు

## కోమట్ల గూడెం లో ప్రభుత్వ ఆసుపత్రికి స్థలం కు సరిహద్దులు గుర్తింపు

**కారేపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
సింగరేణి మండల పరిధిలోనికోమట్ల గూడెం గ్రామపంచాయతీలో ప్రభుత్వ ఆసుపత్రి కొరకు సోమవారం 2007 సర్వే నెంబర్లు హద్దులను మండల తాసిల్దార్ సర్వేరు సర్పంచ్ల సర్పంచుల సమక్షంలో గుర్తించారు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో గవర్నమెంట్ హాస్పిటల్ మంజూరు



చేశారు. గాదపాడు గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు రంజిత్ కుమార్ . కోమట్ల గూడెం సర్పంచి జయసుధ కొమ్ముగూడెం భద్రయ్య గ్రామ పెద్దలు ప్రజలు ఎమ్మార్వో హాస్పిటల్ కొరకు స్థలాన్ని కేటాయించవలసిందిగా కోరారు. దీనికి అనుగుణంగా సోమవారం కోమట్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని 277 సర్వేనెంబర్ లోని 3 ఎకరాల 22 గుంటల గవర్నమెంట్ స్థలాన్ని హద్దు రాళ్లు వేయడం జరిగింది ఈ సర్వేలో సింగరేణి మండల ఎమ్మార్వో ఒరుగంటి వెంకటేశ్వర్లు సర్వేర్ గారు జెబిఓ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కోమట్ల గూడెం సర్పంచ్ ఎర్రిపోతూ జయసుధ కొమ్ముగూడెం సర్పంచ్ కల్లి భద్రయ్య గాదెపాడు సర్పంచ్ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్ ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజ్ సంస్థ సేవలు అభినందనీయం...

### తల్లాడ ఎంపీపీ ఏనుగు సురేష్ బాబు

**కొణిజర్ల ఏప్రిల్ 20 ప్రభాత వార్త :**
మండల పరిధిలో రామనర్సయ్యనగర్ గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి..బీజేపీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు తండ్రి, ఏనుగు రాఘవయ్య జయంతి సందర్భంగా సోమవారం నాడు సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ఆధ్వర్యంలో సుమారు పదిహేను



వేల రూపాయల విలువైన బేబీ చైర్స్, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కుర్చీలు, వాటర్ క్యాన్, ఫ్యాన్, టేబుల్ మొదలైన వస్తువులు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల పంచాయతీ అధికారి ఏనుగు సురేష్ బాబు మాట్లాడుతూ సన్ రైజ్ సంస్థ ద్వారా వస్తువుల పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన వస్తువులు పంపిణీ చేయటం ప్రశంసనీయమని కొనియాడారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు మాట్లాడుతూ తాము అందించిన వస్తువులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతీ దాస్, సంస్థ ప్రతినిధులు శోభన్ బాబు, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులను ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదు

**వైరా, ఏప్రిల్,20 ప్రభాతవార్త**
మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి ఎగుమతి దిగుమతులు రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు సోమవారం వైరాలొజరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా దొండపాటి,రమేష్ ఎకరానికి 60 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను ప్రభుత్వ మద్దతు ధర కి అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు మొక్కజొన్న రైతులు పడాల్సి న పరిస్థితి ఏర్పడటం చాలా దురదృష్టకరమని వారి ఆవేదన వ్యక్తం చేశారు ఖమ్మం జిల్లాలో విస్తారణంగా మొక్కజొన్న సాగు చేసిన



విషయం అధికారులకు తెలుసు అయినా ముందస్తు ప్రణాళిక బద్ధంగా మొక్కజొన్న కొనుగోలు విషయములో జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం మొక్కజొన్న పంటకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కావాల్సి న ధాన్యం బస్తాలు ట్రాన్స్పోర్ట్ సౌకర్యంలో ఎగుమతులు దిగుమతులు సక్రమంగా నిర్వహించుకోవడం వల్ల మొక్కజొన్న ధాన్యంరైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు తక్షణమే రైతుల దగ్గర నుండి మొక్కజొన్న పంటను కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్య తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొండ రామకృష్ణ మాచర్ల నాగభూషణంఅమర్లపూడి అనిల్ యామాల వెంకటరత్నం కోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు




## మహిళ రిజర్వేషన్ పై విపక్షాల తీరు సరికాదు..

### బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు.

**ఏన్కూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**



మహిళా రిజర్వేషన్ పై విపక్షాల తీరు సరికాదని బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు .మండల కేంద్రమైన ఏనుకూరులో బొల్లి వెం కటేశ్వర్లు విలేఖరులతో మాట్లాడుతూ. .కాంగ్రెస్.. టీఎంసీ.. డీఎంకే.. వంటి కు టుంబ పార్టీలు తమ స్వార్థ రాజకీయాల కోసం దశాబ్దాలుగా నారీ శక్తి వంద న్ అదినియం బిల్లును అడ్డుకుంటూ మహిళల కలలను ధ్వంసం చేశాయని ఆయన విమర్శించారు. మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అంటే..నారీ శక్తి పై భ్రూణ హత్య చేయడమేనని ఆయన మండిపడ్డారు.కాంగ్రెస్ ఎప్పుడు సం స్కరణలకు వ్యతిరేకమని. .జీఎస్టీ.. ఆర్టికల్ 370 వంటి దేశహిత నిర్ణయాల ను కూడా అడ్డుకుంటుందని ఆయన గుర్తు చేశారు.మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన ఈ పార్టీలకు రాబోయే ఎన్నికలలో మహిళ లోకం తగిన బుద్ధి చె బుతుందని ఆయన హెచ్చరించారు.దేశ అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలన్నదే బీజేపీ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## చిరుధాన్యాలలోనే పోషకాలుచిన్నారుల రక్షణ కవచాలు

### అంగన్వాడీ కేంద్రాలుగ్రామ సర్పంచ్ వీరస్వామి

**కారేపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త**
చిన్నారుల ఎదుగుదలలో ప్రధానంగా చిరుధాన్యాలతోనే పోషకాలు లభిస్తాయని తెలుపుతూ నేడు చిన్నారులకు రక్షణ కవచాలుగా అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తున్నాయని రేగులగూడెం గ్రామ సర్పంచ్ మోతి వీరస్వామి



అన్నారు. సింగరేణి మండలం రేగుల గూడెం గ్రామపంచాయతీలో సోమవారం పోషణపకవాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు ప్రీ స్కూల్ కార్యక్రమాలు చిన్నారుల ఆటల పోటీ విద్యా అంశాలపై ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీల కేంద్రాల యందు గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందజేయడంతో పాటు చిన్నారులకు బాలామృతం ప్రోటీన్స్ సమకూర్చే పదార్థాలను ఇస్తున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ గ్రామపంచాయతీ కార్యదర్శి రవికుమార్సూపర్వైజర్ దేవేంద్ర స్కూల్ టీచర్ బన్సీలాల్ అంగన్వాడి టీచర్స్ వి సీత ఈశ్వరి ఈ పాపమ్మ పి కుమారి ఎస్ నాగమణి ఆశలు కే రాంబాయి నాగరత్నం మరియు గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 22న కొత్త లింగాల సబ్ స్టేషన్ లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం కొత్త లింగాల విద్యు త్ సబ్ స్టేషన్ లో ఈనెల 22న విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు రఘునాథపాలెం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఎం.సంజీవ్ కుమార్,కొత్త లిం గాల ఏఈ ఎన్.శ్రీనివాసులు సోమవారం తెలిపారు.కామేపల్లి మండలం, రఘు నాథపాలెం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు హాజరై తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం చేసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ మేరకు మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్....

**- మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే సహకారంతోనే..**

**- రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు: చైర్మన్**

**సత్తుపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**





రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారం తోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు అయినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు అన్నారు. ఏం సూర్ మండలం మర్లపాడు గ్రామంలో సోమవారం సహకార సంఘంఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, సర్పంచ్ ఆంద్రియ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ మండల రైతుల విజ్ఞప్తి మేరకు, మొక్కజొన్న సాగు విస్తీర్ణం ఆధారంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయి, దృష్టికి తీసుకెళ్ళి సాధించటం జరిగిందన్నారు. మండల రైతాంగానికి కొనుగోలు కేంద్రం అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిబంధనలమేరకుమొక్కజొన్నలు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. కందుకూరు గ్రామంలో కూడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోమండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర రెడ్డి, సర్పంచులు గడిపర్తి శ్రీనివాసరావు, రైతుబంధు మండల మాజీ అధ్యక్షులువెల్దిజగన్మోహనరావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, వేంసూరు సర్పంచ్ ఎండి ఫక్రుద్దీన్, రంగారెడ్డి, భర్మవత్ రాము, వైయస్ బంజారా రంగారెడ్డి, ఉప సర్పంచ్ మందపాటి రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మల్లెల నరసింహారావు, మాజీ ఎంపీటీసీ మట్ట ప్రసాద్, మాజీ సర్పంచ్ గరికపాటి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పామర్తి లక్ష్మి ౖ అశోక్, దాసరి రామకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులు యర్రా సత్యనారాయణ, ఒగ్గు కరుణాకరరెడ్డి, మందపాటి శ్రీనివాసరావు, గన్నెన్ని సురేష్, కేశవరావు, తోట సత్యనారాయణ, ఈశ్వర చారి, బండి శ్రీనివాసరెడ్డి, గొర్ల రామ్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్మేడవెంకటేశ్వరరావు, చీరాల రామారావు, తహశీల్దార్ మాణిక్ రావు, ఎంపీడీఓ రంజిత్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రర్ కిషోర్, స్పెషల్ ఆఫీసర్ విశ్వజిత్, వ్యవసాయ అధికారి రామమోహన్, సీఈఓ సూర్యప్రకాశ్ రెడ్డి, సిబ్బంది రాంపుల్లయ్య, జుబ్బూరి చెన్నారావు తో పాటు సహకార సంఘాల కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణికి అధికారులు డుమ్మా

**- హెచ్చరికలు జారీచేసిన తహశీల్దార్**

**కల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**



కల్లూరులోని ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. దీంతో తహశీ ల్దార్ బ్రహ్మేశ్వరరావు గైర్హాజరైనవారికి ఫోన్ ద్వారా సమాచారంతో హెచ్చరికలు జారీ చేశారు. మరోసారి గైర్హాజరు అయితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. 23 శాఖ లఅధికారులు హాజరు కావలసి ఉండగా సమయ ప్రకారం 11 మంది మాత్రమే హాజరు కావడంతో తహశీ ల్దార్ ఫోన్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలకు సమాధానకర్తలుగా ఉండే అధికారులు ప్రజావాణికి హాజరు కాకపోవడంతో తహశీ ల్దార్ అప్పటికప్పుడే సమాధానం అందించాల్సి ఉండగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందజేస్తానని తెలిపారు.

## వెంసూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా శ్రీనివాసరావు..

**సత్తుపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**







ఏం సూరు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా జయలక్ష్మీపురం సర్పంచ్ గడిపర్తి శ్రీనివాసరావు ని సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఏంసూరు రైతు వేదికలో సోమవారం జరిగిన మండల సర్పంచుల సమావేశంలో ఈ దిగువ తెలిపినవారిని నూతన కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు కందుకూరు సర్పంచ్ మందపాటి వెంకటరె డ్డి కోశాధికారిగా బీమవరం సర్పంచ్ వట్లా రమేష్ నిసర్పంచ్లసమావేశామయి ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. గ్రామపంచాయతీల కి ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు సకాలంలో వచ్చే విధంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్ సహకారంతో జిల్లా మంత్రులైన మల్లు బట్టు విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సహాయ సహకారాలతో వచ్చే విధంగా కృషి చేస్తామని ఏకగ్రీవంగా ఎన్నికైన పై సర్పంచులు తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచులు హాజరైన వారిలో ఉన్నారు.

## వేంసూర్ ఎస్సీ వసతిగృహంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవాలు

**వేంసూర్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ సంక్షేమ వారోత్స వాలు ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతిగృహం వేంసూరు నందు ఏప్రిల్ 20 నుంచి 26 వరకు ఏడు రోజుల పాటు నిర్వహించబడుతున్నాయని వసతిగృహ సంక్షేమ అధికారి తిమ్మిడి నాగరాజు పేర్కొన్నారు. మొదటిరోజు కార్యక్రమంలో భాగంగా వసతిగృహ ప్రత్యేక అధికారి వేంసూర్ ఎంఈఓ సి హెచ్. వెంకటేశ్వర్లరావు సందర్శించారు. అనంతరం హాస్టల్ పరిసరాలు, స్టోర్ రూమ్, కిచెన్ రూమ్, బాత్ రూములను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్ లో కల్పించే సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారి నాగరాజు, కుక్ విజయ్, వాచ్ మెన్ అమర్నాథ్, మరియు విద్యార్థులు అమీన్, అమాన్, యశ్వంత్, మణి పవన్ పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించిన నూతన పాలకవర్గం

**పెనుబల్లి,ఏప్రిల్ 20,ప్రభాతవార్త:**





మండల పరిధిలోని తాళ్లపెంట గ్రామంలో గల మంచినీటి సమస్యకు నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకవర్గం శాశ్వత పరిష్కారం చూపింది. తాళ్లపెంట గ్రామంలో ఎస్సీ కాలనీలో 80 కుటుంబాలకు మంచినీటిని అందించేందుకు నూతన పాలక వర్గం బోర్ ను నిర్మించి మోటార్ ను బిగించి సోమవారం ప్రారంభించారు. అదే విధంగా గ్రామంలోని సెంటర్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపెంట గ్రామ సర్పంచ్ నారపోగు. శారద మరియు గ్రామ పెద్దలు కాకా. సీతారాములు, సూరపురెడ్డి. కిరణ్ రెడ్డి, కొత్తగుండ్ల అప్పారావు, నడిపల్లి రంగారావు, మేడి గోపయ్య, నారాపోగు నాగరాజు, నారపోగు. లచ్చయ్య, గద్దల. సత్యం, తేళ్లూరి. రాములు తదితరులు పాల్గొన్నారు.

## జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వి.హనుమంతరావు

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,ఏప్రిల్ 20:**



ఇటీవల ప్రమాదంలో అకాలమరణం పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో కీలకనేత, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన మహ్మద్ జావేద్ కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర నాయకులు నాగుబండి రాంబాబు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాక్రా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్,లక్ష్మణ్ యాదవ్, అప్సర్ యాసఫ్ జై, కొత్తా సీతారాములు,జహంగీర్ ,లతో కలిసి జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జావేద్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీకివ్ తీరనిలోటని, జావేద్ క్రమశిక్షణ గల నాయకుడని,కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వ్యక్తని,అందరితో కలివిడిగా ఉంటూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.అదే విధంగా పార్టీలో వారి కుటుంబ సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని కాంగ్రెస్ అధినాయకుల ద్వారా తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ముక్రం అలీ ఖాన్, అవేజ్, కార్పొరేటర్లు మలీధు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని నరేందర్, నగర కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుస్సేన్, రఫీ, కరుణాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## డైలీ మార్కెట్, వారాంతపు సంతకు బహిరంగ వేలం...

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కార్పొరేషన్ పరిధిలోని కొత్తగూడెంలో వారాంతపు సంత, డైలీ మార్కెట్ నిర్వహణకు సంబంధించిన బహిరంగ వేలం పాటను సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించారు. మేయర్ గణేష్ సమక్షయంలో కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో వారాంతపు సంత కోసం మోదెపు మోహన్ రావు 37 లక్షలకు వేలంపాట ద్వారా దక్కించుకోగా, డైలీ మార్కెట్ కు కూడా ఆయనే 47,05,000 దక్కించుకున్నారు. అదేవిధంగా కార్పొరేషన్ పరిధిలోని కబేళా నిర్వహణకు ఖాదర్ బాషా అనే కాంట్రాక్టర్1,01,100 కు దక్కించుకున్నారు. పట్టణ ప్రముఖులు, టెండర్ దాఖలు చేసిన వారి సమక్షంలో ఈ వేలం పాట నిర్వహించడం జరిగింది.

# అర్ధరాత్రి అక్రమంగా మట్టి దందా..

**గుట్టుగా మట్టి తరలిస్తున్న భూబకాసురులు**

**తెల్లవార్లు ట్రాక్టర్ల రణగొణ ధ్వనులు**

**తెల్లవారితే ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్..**

**నిత్యం వందల ట్రాక్టర్లతో గ్రావెల్ తరలింపు**

**కూసుమంచి కేంద్రంగా సాగుతున్న వ్యాపారం**

**పట్టించుకోని పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు**

**మామూళ్లు ముట్టజెప్పడంతోనే పట్టింపు లేదా..?**

**మండల కేంద్రంలో చర్చనీయాంశంగా అధికారుల తీరు**

*కూసుమంచి, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త) :*

కూసుమంచి కేంద్రంగా అక్రమ మట్టి దందా మూడు పువ్వులు...ఆరు కాయలుగా నిత్యం కొనసాగుతుంది. అధికారులు సాయంత్రం కాగానే ఇండ్లకు చేరడం..గ్రామస్తులు కునుకులోకి జారుకోగానే..పురులు విప్పుకుని రొమ్ము చరచుకుంటూ బయలు దేరుతున్న అక్రమార్కులు లాభార్జనే ధ్యేయంగా.. ప్రభుత్వాదాయానికి గండి కొడుతూ ప్రతి రోజు వందల ట్రిప్పుల గ్రావెల్ (మరస) తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యవహారం అధికారులందరికీ తెలుసు అనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ దందాకు పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారులే అర్ధరాత్రి, ఎవ్వరి కంటాపడకుండా మీ పని మీరు కానిచ్చేయండి..? అని భరోసా ఇచ్చినట్లు అనుమానం కలగకమానదు.

**వందల ట్రిప్పులలో తరలుతున్న మట్టి.**

.రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండరు..డ్యూటీలో ఉండే పోలీసులు చూసీ చూడనట్లు వదిలేస్తారు...జిల్లాలో మైనింగ్ అధికారులు ఉన్నారో లేరో ఇప్పటివరకు తెలియదు. ఈ అక్రమ దందా కొనసాగించే మాఫియాకు ఇంకెవరు అడ్డు చెప్పేది. ఉదయం పూట ఎలాగూ మేం డ్యూటీలో ఉంటాం..మీరు మట్టి తరలిస్తే మాకు ఫోన్లు వస్తుంటాయి...మేము తప్పకుండా వచ్చి ఆపాల్సి ఉంటుంది...కాబట్టి మేం విధులు ముగించుకుని వెళ్లిన తరువాత ఇక మీఇష్టం.. ఇది మండలంలో అధికారుల భరోసా. ఇంత భరోసా ఇచ్చిన తరువాత ఇక దందా ఆపేదెవరు..? అడ్డు కునేదెవరు..?

**కలెక్టర్ మాటకు విలువియ్యరా..?**

సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఇటీవల కాలంలో ప్రత్యేకంగా సర్క్యులర్ జారీ చేసి రెవెన్యూ, మైనింగ్, ఇతర అధికారులందరికీ బాధ్యతలు అప్పగిస్తూ తీసుకొచ్చిన సర్క్యులర్ లో పొందు పరిచిన నిబంధనలకు అధికారులు కనీసం విలువియ్యకుండా...మేం డ్యూటీలో ఉన్నప్పుడు తోలడంలేదుకదా...అంటూ ఒకరికి ఒకరు దన్నుగా నిలవడం వెనుక ఆంతర్యం ఏమిటో...అర్థం కాని ప్రశ్న. రాత్రి గస్తీ కాసే పోలీసులకూ ఈ ట్రాక్టర్లు కనిపించపోవడమా...? లేక కనిపించినా సైడ్ ఇస్తున్నారా...? ప్రభుత్వానికి సమాధానం చెప్పాల్సి ఉంది. ఇప్పటికైనా సంబంధిత దందాకు అడ్డుకట్ట వేసి, మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను, జేసీబీలను సీజ్ చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని మండలప్రజలు కోరుతున్నారు.



# దళారుల సిండికేట్ తో మొక్కజొన్న రైతు విలవిల

**మొక్కజొన్న... గిట్టుబాటు ఏది?**

**పెట్టుబడి రాకపోయే.. ప్రభుత్వ కొనుగోలు లేకపోయే**

**రోడ్ల పైనే ఆరబోస్తున్న అన్నదాతలు**

**కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**

**మద్దతు ధర కల్పించాలని డిమాండ్**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో దళారులు సిండికేట్ గా మారి తక్కువ ధరకు కొనుగోలు చేస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొక్కజొన్న సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వ నిరక్ష ్యంల్ల వల్ల మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ యాసంగి సీజన్ లో నేలకొండపల్లి మండలంలో దాదాపు 4, 900 ఎకరాలలో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. సాగు చేసిన పంటలు చేతికొచ్చినా ప్రభుత్వం ఇంకా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. కేవలం ముటాపురం గ్రామంలో మాత్రమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంది. గత యాసంగి సీజన్ లో మండలంలో నేలకొండపల్లి, ముజ్జుగూడెం, మూటాపురం, రాయగూడెం గ్రామాలలో మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. కాగా, ప్రస్తుతం కేవలం మూటాపురం గ్రామంలో మాత్రమే ఒక్క మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం గమనార్హం. ఈ సీజన్ లో మండలం లోని మూటాపురం, శంకరగిరి తండా, రాజేశ్వరపురం, ముజ్జుగూడెం, గువ్వలగూడెం, అనాసాగరం, రాయగూడెం గ్రామాలలో ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న సాగు చేశారు. ప్రభుత్వం క్వింటాకు రూ.2,400లు మద్దతు ధర ప్రకటించింది. కోతలు మొదలై పంట చేతికొచ్చినా మద్దతు ధరతో పంటను అమ్ముకోలేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధరకు మొక్కజొన్న పంటను తీసుకోకపోవడంతో పెట్టుబడి కూడా రాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు సిండికేట్ గా మారి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు రైతుల వద్ద రూ.17 వందల నుంచి రూ.18 వందల వరకు దళారులు రేటు నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. తరువు పేరుతో బస్తాకు 2 కిలోల నుంచి 4 కిలోల వరకు యదేచ్ఛగా దోచుకుంటున్నారు. ప్రస్తుతం మండలంలో ఉన్న ఏకైక మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మూటాపురం గ్రామంలో మాత్రమే ఉండటంతో రైతులు రవాణా ఖర్చులు భరించి అక్కడికి వరకు తీసుకు వెళ్లినా అక్కడి కొనుగోలు కేంద్రంలో ఉండే ఖిక్యూఖి లో ఎండలను భరిస్తూ నిలబడి ఉండలేక పంట దగ్గరే వచ్చిన కాడికి విక్రయిస్తూ రైతులు నష్టపోతున్నారు. మొక్కజొన్న సాగుకు ఎకరానికి రూ.20 వేల నుంచి రూ. 30 వేల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. ప్రస్తుత ధరలతో గిట్టుబాటు కావడం లేదని పంటను కల్లాల లోను, రోడ్ల పైన ఆరబెట్టుకుంటున్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రోజు ఎండబెట్టడం మళ్లీ సంచులు నింపుతూ వ్యయ ప్రయాసలకు లోనై రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మొక్కజొన్న రైతుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని నేలకొండపల్లి మండలంలో మరికొన్ని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర అందే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని



# ఘనంగా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు

*నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్త్ డే కేకును తెలుగుదేశం పార్టీ నాయకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం, బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేలకొండపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అక్కినేని నాగేశ్వరరావు, కార్యదర్శి వీసం శ్రీనివాసరావు, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మద్దినేని మహేశ్వరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు పావులూరి వెంకటేశ్వరరావు, తలశిల రాధాకృష్ణ, సుగుణమ్మ, కొర్లకుంట కిరణ్, నరసింహారావు, గోగినేని వెంకట సీతారామారావు, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, పలువురు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మండలంలో జోరుగా చలివేంద్రాలు ఏర్పాటు...

**జూపెడలో చలివేంద్రంతో పాటు పలు కార్యక్రమాలకు హాజరైన సర్పంచ్.!**

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 20(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం వ్యాప్తంగా జోరుగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. వేసవి కాలం సంభర్భంగా ప్రయాణికులను, బాటసారులను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలోని ఈ సేవ కార్యక్రమాలు చేపడుతున్నారు. సోమవారం జూపెడ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి,



పిండిప్రోలు సర్పంచ్ కామల్ల సువార్త ఆధ్వర్యంలో గ్రామం ప్రధాన కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలతోపాటు ఇటుక ప్రయాణించే ప్రయాణికులు, బాటసారిలు ఈ రహదారులపై వెళ్తుంటారని, వేసవిలో అలాంటి ప్రజల దహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు.!!అటుగా ప్రయాణించే ప్రయాణికులకు, బాటసారులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. జూపెడ గ్రామంలో సర్పంచ్ నరేందర్ రెడ్డి వందరోజుల పనిని ప్రారంభించి పలు కారక్రమాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పిండిప్రోలు ఉప సర్పంచ్ చామకూరి రాజు పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు జూపెడ గ్రామం నుండి ఉప సర్పంచ్ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి!!!శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ లంజపల్లి శ్రీనివాస్, వార్డ్ సభ్యులు విజయ, ప్రభాకర్ రెడ్డి, రామ్మూర్తి, శ్రీకాంత్, సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

*నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

కోనాయిగూడెం గ్రామం కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో కోనాయిగూడెం గ్రామంకు చెందిన పంచాయతీ వార్డు సభ్యులు దేగటి నాగేంద్రబాబు, మాజీ వార్డు సభ్యులు కర్ల పూజారాణి, అశోక్ లు



కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు , తిగుళ్ల భవాని, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, వి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కోసం ఖాళీ సిలిండర్ ల క్యూ

*నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:*

పశ్చిమాసియా లోని యుద్ధ ప్రభావం పల్లెలను బాగానే తాకుతోంది. గ్యాస్ కొరత ఉంటుందనే వదంతులతో వినియోగదారులు ఖిక్యూఖి కడుతున్నారు. గృహావసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయని అధికారులు భరోసా ఇస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. మున్ముందు సరఫరా నిలిచిపోతుందనే ఆందోళనతో వినియోగదారులు గ్యాస్ కోసం గోదాముల వద్ద నిరీక్షి స్తున్నారు. సోమవారం నేలకొండపల్లి లోని గ్యాస్ గోదాం వద్ద వినియోగదారులు గ్యాస్ కోసం ఇలా ఖిక్యూఖి లో ఖాళీ సిలిండర్ లను వరుసగా నిలిపించిన దృశ్యం కనిపించింది.



# పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం 44వ డివిజన్ లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**గాంధీచౌక్,ప్రభాతవార్త,ఏప్రిల్ 20:** నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షి స్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

**అభివృద్ధి పనులపై అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి తుమ్మల**

**ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాతో పాటు ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమీక్ష జరిపారు. ఖమ్మం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖమ్మం నగరంలో నిర్మాణం జరుగుతున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పై ఆర్ అండ్ బి అధికారులతో చర్చించారు. ఖమ్మం నగరంలో నిర్మాణం జరుగుతున్న సైడ్ డ్రైన్ల నిర్మాణం దగ్గర నుంచి అభివృద్ధి పనులకు సంబంధించి ఒక్కొక్కటిగా పనుల పురోగతిపై తుమ్మల అధికారులతో మాట్లాడారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సంబంధించి తెలుసుకున్నారు వెంటనే పనులు పూర్తి చేయాలని మరోసారి ఖమ్మం నగర ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా చూడాలని తుమ్మల అధికారులను ఆదేశించారు నిర్దేశించిన లక్ష్యాలలోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ అధికారులతో తుమ్మల పాఠశాలలకు సంబంధించిన అంశాలను చర్చించారు పనుల వేగంగా పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు.

# సేవల వేగవంతానికి డిజిటలైజేషన్‌తో తోడ్పడుతుంది

**అంగన్‌వాడీల పనితీరులో సాంకేతికత కీలక మార్పులు**

**అంగన్వాడీ సిబ్బందికి సెల్ఫోన్లు అందించిన ఎమ్మెల్యే**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త** అంగన్వాడీ సేవల వేగవంతానికి డిజిటలైజేషన్ ఎంతో తోడ్పడుతుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వం మంజూరు చేసిన నూతన సెల్‌ఫోన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీల పనితీరులో సాంకేతికత కీలక మార్పులు తెస్తుందని, దీనివల్ల క్షేత్రస్థాయిలో పారదర్శకత పెరుగుతుందని అభిప్రాయ పడ్డారు. సమాజంలో చిన్నారులు, గర్భిణీ తల్లుల ఆరోగ్య సంరక్షణలో అంగన్‌వాడీల పాత్ర అత్యంత కీలకమని ఆయన కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అట్టడుగు వర్గాలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ నూతన సెల్‌ఫోన్లతో క్షేత్రస్థాయి నివేదికల నమోదు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని, ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో వివరాలను పొందుపరచడం ద్వారా సేవల్లో జాప్యం ఉండదని తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతి ఒక్కరూ ఈ సాంకేతికతను అందిపుచ్చుకుని బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బందితోపాటు తహసీల్దార్ శిరీష, ఆర్ఐ కృష్ణ, హరీష్, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్ష్మిపతి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, స్థానికులు రాంబాబు, లక్ష్మణ్, కళ్యాణి, పాషా, తహసీల్దార్, చింటూ, నూనావత్ గోవిందు, మిర్యాల రాము, ప్రసాద్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు అడ్డుకట్ట

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం ఏప్రిల్ 20 ప్రభాత వార్త :** పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు ముందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ,మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ..ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లాలో వెక్టర్ బార్న్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లా అధికారులు ఫీల్డ్ సందర్శనలు నిర్వహించే సమయంలో ఎక్కడైనా పారిశుధ్యం మెరుగుపరచాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపాలిటీ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమలు నీటిలో పెరుగుతాయని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకూడదని, తాగునీటి లీకేజీలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న పొదలను తొలగించి దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రజల్లో పారిశుధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి వెక్టర్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగ్యూ కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలనిసూచించారు. ప్రతి గ్రామంలో మే నెలలోనే ఆయిల్ బాల్స్ సరిపడా నిల్వ ఉంచాలని, మండల స్పెషల్ అధికారులు తమ పర్యటనల్లో వాటి నిల్వలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పి.హెచ్.సీ స్థాయిలో అవసరమైన టెస్ట్ కిట్లు, మందులు సిద్ధంగా ఉంచాలని, దీనికి డీఎంహెచ్ఓ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదయ్యే డెంగ్యూ కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలని, ఆ ప్రాంతాల్లో తక్షణ పారిశుధ్య చర్యలు, టెస్టింగ్ నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న నిర్మాణ పనులు, ప్రాజెక్ట్ ప్రాంతాలను పరిశీలించి దోమల పెరుగుదలకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వినియోగించాలనీ సూచించారు. గత చరిత్ర ఆధారంగా గుర్తించిన హాట్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మిల్లర్లు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని స్వీకరించే విధంగా చూడాలని, కొనుగోళ్లలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,ఏప్రిల్ 20**



ఇటీవల ప్రమాదంలో అకాలమరణం పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో కీలకనేత, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన మహ్మద్ జావేద్ కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర నాయకులు నాగుబండి రాంబాబు, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాత్రా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్,లక్ష్మణ్ యాదవ్, అప్సర్ యూసఫ్ జై, కొత్తా సీతారాములు,జహంగీర్ ,లతో కలిసి జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జావేద్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీకివ్ తీరనిలోటని, జావేద్ క్రమశిక్షణ గల నాయకుడని,కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వ్యక్తని,అందరితో కలివిడిగా ఉంటూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.అదే విధంగా పార్టీలో వారి కుటుంబ సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని కాంగ్రెస్ అధినాయకుల ద్వారా తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓ బి సి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ముక్రం అలీ ఖాన్,అవేజ్, కార్పొరేటర్లు మలీధు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని నరేందర్, నగర కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుస్సేన్, రఫీ,కరుణాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లి లో ఘనంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసిన తెలుగు తమ్ముళ్లు

### సిబిఎన్ హయాంలో అభివృద్ధి సంక్షేమ రంగంలో ఆదర్శం

### కామేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ

కామేపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షులు పుచ్చకాయల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారంటిడిపి జాతీయ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు, అభిమానులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడు తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా సుదీర్ఘకాలం పాటు పని చేసిన చం ద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రధానంగా ఐటీ రంగానికి అత్యంత ప్రా ధాన్యత ఇచ్చి దేశంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉన్న హైదరాబా ద్ ను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే ద క్కిందన్నారు.ఆయన పాలనలో అనేక సం క్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాలకు అమలుచేసి ఆదర్శంగా నిలి చారన్నారు.పార్టీ వ్యవహారాల్లో కూడా బీసీ అట్టడుగు వర్గాలకు అత్యున్నత స్థానాల ను అందించి రాజకీయ పార్టీలలో ఆయ న ప్రత్యేక గుర్తింపు పొందారని గుర్తు చేశా రు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్ర స్తుతం పని చేస్తున్న చంద్రబాబు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల లో మరింత గుర్తింపు పొంది చరిత్రలో నిలిచిపోవాలని ఆకాంక్షి స్తున్నట్లు ఆయన తెలిపారు.ఘనంగా నిర్వహించిన సిబిఎ న్ జన్మదిన వేడుకల్లో కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి, మండల పార్టీ నాయకులు అజ్మీర హరినాయక్, పుచ్చకాయల రామ కృష్ణ,గొర్రెపాటి రామయ్య,దేవేండ్ల రాంబా బు,ఎర్రబోయిన ప్రభాకర్, సింగం వెంకటా వు, కోండ్రు మోహన్ రావు,చెరుకుమల్ల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చర్ల డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు మంచినీటి కోసం మోటార్ సదుపాయం

### సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ

కామేపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):





కామేపల్లి మండలం ముచ్చర్ల డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు మంచినీటి కొరకు నూతన మోటర్ ను ఏర్పాటు చేసి నట్లు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సో మవారం తెలిపారు.ఇది వరకు ఉన్న మోటర్ కాలిపోవడంతో దాని స్థానంలో నూతన మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.పాత వాటర్ ట్యాం క్ వద్ద గేటు వాల్ పనులను పరిశీలించా రు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి పి.అనురాధ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త లింగాలలో చలివేంద్రం ను ప్రారంభించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, ఏప్రిల్ 20 (ప్రభాతవార్త):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి జ్ఞాపకార్థంగా కొత్త లింగాల ఆటో యూనియన్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన చలివేంద్రం ను తెలంగా ణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి



సోమవారం ప్రా రంభించారు.చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ ప్రతినిధులను గోపాల్ రెడ్డి అభినందించారు.చలివేంద్రం ను ప్రయాణ ికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇట్టా శ్రీనివాసరావు,మాజీ ఎం పీటీసీ రాంరెడ్డి జగన్నాథ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపా టి సత్యనారాయణ,మార్కెట్ డైరెక్టర్ మా లోత్ బావ్ సింగ్,మండల నాయకులు ఉపేందర్,కొత్త లింగాల గ్రామ కాంగ్రెస్ కమిటీ, ఆటో యూనియన్ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్

కరీంనగర్ కల్చరల్, (ప్రభాతవార్త):

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ కరీంనగర్ జిల్లా హడాక్ కమిటీ అధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. స్థానిక విద్యానగర్ శ్రీరామ ఆలయంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి జనగామ తిరుపతి,పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రక్రియలో ఉపాధ్యక్షుడిగా రాజా నరేష్ రెడ్డి, సెక్రటరీగా సంతోష్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఏబీపీపీ గౌరవ అధ్యక్షులు చల్ల రవీందర్ రెడ్డి హాజర య్యారు. ట్రెజరర్గా టీ శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ గా మారక శ్రీనివాస్,డిస్ట్రిక్ కమాండెంట్ గా. కరుణాకర్, ఈసీ మెంబర్ గా కిరణ్,సతీష్, దీపక్,సురేష్, లక్ష్మ న్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అయ్యప్ప ధర్మ ప్రచార కార్యక్రమాలను పకడ్బందీగా ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు..

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్,(ప్రభాతవార్త):

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో



పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా,వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 238 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 59 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలి

### పూర్వ విద్యార్థులను కోరిన నాటి ఉపాధ్యాయులు

చిగురుమామిడి, (ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రం లో 200405వ సంవత్సరంనకు చెందిన 10 వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం స్థానిక



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ హాజరయ్యారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానం చేసి మెమెంటోలతో సత్కరించుకున్నారు. నాటి బాల్య కాల స్మృతులతులను గుర్తుకు చేసుకున్నారు. బోధించిన గురువులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మీరు, మీకు విద్యను బోధించిన మేము అదృష్టవంతులం. మీరు తోచినంతలో సమయం కేటా యించి ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని, కుదిరినంతలో సమాజ సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి రెడ్డి, నర్సింహా రెడ్డి, వీరాచారి, సంజీవ రావ్, సూర్య నారాయణ మూర్తి, హరి శంకర్, ఆఫీస్ సబార్డినేట్ అంజయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు...

జమ్మికుంట టౌన్ (ప్రభాతవార్త):

జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తండ్రి నల్ల నారాయణరెడ్డి



మృతి చెందగా వారి స్వగ్రామం పెద్దపెల్లి మండలంలోని ముత్తారం గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, ఎర్రం సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, బొంగోని వీరన్న, మర్రి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ క్షేత్రంలో ఆలు పెరగని పోరాట యోధుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు.

## ఏన్కూరులో సీఎం నారా చంద్రబాబు నాయుడు76వ జన్మదిన వేడుకలు.మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి.

ఏన్కూరు, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :

రాజకీయ క్షేత్రంలో ఆలు పెరగని పోరాటయోధుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అనిమాజీ ఎంపీటీసీ ఆరెం వరలక్ష్మి పేర్కొన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని కమ్మవారి కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నిర్వహించారు.జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆరెం వరలక్ష్మి మాట్లాడుతూ..నవ్యాంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణ రథసారథి..అభివృద్ధి ప్రదాత..విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు కు ఆమె హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.76 ఏళ్ల వయసు లోనూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గొప్ప విజినరీ లీడర్ చంద్రబాబు అని ఈ సందర్భంగా ఆమె అభివర్ణించారు.అభివృద్ధి పట్ల ఆత్మ విశ్వాసంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ప్రజల మనసుల్లో..నిలిచిపోయే నాయకత్వం..అపారమైన దూర దృష్టి సీ ఎం చంద్ర బాబు నాయుడు ప్రత్యేకత అని ఆమె ప్రశంసించారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే నాయకుడు చంద్ర బాబు నాయుడు అని ఆమె అభివర్ణించారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నలా నిలిచే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబు సొంతమన్నారు.సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని ఆమె అన్నారు.నవ్యాంధ్ర నిర్మాణానికి..ప్రజా సంక్షేమానికి శ్రమిస్తున్న నిరంతర శ్రామికుడని ఆమె ప్రశంసించారు.నిజాయితీ.. నిబద్ధతకు మారు పేరు చంద్రబాబు నాయుడు అని ఆమె అభివర్ణించారు.సంక్షేమం రెండు కళ్ళుగా నవ్యాంధ్రను అగ్రగామిగా నిలపడంలో సీఎం చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు.టీడీపీని దేశంలోనే అత్యంత ప్రతిష్టవంతమైన కార్యకర్తల పార్టీగా తీర్చిదిద్దిన నేత సీఎం చంద్రబాబు అని ఆమె గుర్తు చేశారు.తెలుగుజాతి ఖ్యాతి ప్రపంచానికి తెలిసేలా చేసిన గొప్ప నాయకుడు సీ ఎం చంద్రబాబు నాయుడు అని ఆమె అన్నారు.చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టమని ఆమె పేర్కొన్నారు.ప్రజా సేవకే అంకితమైన సీఎం చంద్రబాబు ఆయు రారోగ్యాలతో పాటు..దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ టీడీపీ నాయకులు ఆరెం రామయ్య,తాళ్లూరి అప్పారావు,మాదినేని అశోక్,వాసిరెడ్డి వెంకటేశ్వరావు,కోపేల రామారావు,యంగ్రాతి మోహన్ రావు,మాదినేని సాయి,బుగ్గినేని వెంకటేశ్వరరావు,కుంటముక్కల వెంకటేశ్వరరావు,జుజ్జూరు శ్రీనివాసరావు,ప్రతాపనేని రవి,స్వర్ణ కోటి,మధు, అమరనేని వెంకటేశ్వరరావు,రామారావు,గుడిపూడి నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.



# ఏసు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలి

కారేపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త

సర్వ మానవాళి సుఖశాంతులతో వర్ధిల్లాలని చేసిన బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించాలనీ టిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ అన్నారు. సింగరేణి మండల పాస్టర్స్ సమావేశం విశ్వనాథపల్లి గ్రామంలో సీయోను ప్రార్థన మందిరం నందు సోమవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్టర్ లందరూ ఐక్యమత్యంగా ఉండి ఏసుప్రభు



దనులను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మనమందరముదైవభక్తిలో ఆత్మీయ స్థితిలో ఎదగాలని మీరు ఇతరులకి సహాయ సహకారాలు అందిస్తూ ఇతరులందరి కోసంప్రార్థనలు చేయాలని సూచించినట్లు తెలిపారు. దేశం క్షేమంగా ఉండాలని ఏసుప్రభువు ఈ భూమ్మీదికి వచ్చింది నరకం నుంచి తప్పించబడాలని ఆయన సిలువ భారాన్ని భరించాడు అన్నారు మనమందరము ఆయన చెప్పిన బోధలోనూ నడుచుకోవాలి ఆయన మతాన్ని స్థాపించడానికి రాలేదు ఆయన ప్రజలను రక్షించడానికి వచ్చాడు అని గుర్తుంచుకోవాలన్నారు. ఆ రక్షణలో మనమందరము నీతి నిజాయితీ యధార్థత మన యొక్క పాత స్వభావమును వదిలిపెట్టి మంచి స్వభావము కలిగి నడవాలి బోధించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థ అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావు మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ సెక్రెటరీ విలియం కేరి గౌరవ అధ్యక్షులు పాల్ రాజ్ ప్రసాద్బాబురావు మోజస్ భక్త సింగ్ రాజుజకరయ్య బాలకృష్ణ జాషువా ఏబు ఆనంద్ కుమార్ జయరాజు సాల్మన్ రాజు స్టీఫెన్ పాల్ లాజరస్ ఉపేందర్ ఇల్లందు టౌన్ భద్రాచలం డిస్టిక్ టిసిసి అధ్యక్షులు డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య.

## ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట..కార్యక్రమం.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి థియేటర్ నుంచి..ర్యాలీ..

## ప్రధాన సెంటర్లో మానవ హారం.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి.

ఏన్కూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి అన్నారు.ప్రభుత్వ విద్యా శాఖ ఆదేశాల మేరకు..తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా..మండల కేంద్ర మైన ఏన్కూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవిదేవి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు..ఉపాధ్యాయులు కలిసి ప్రొఫె సర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రమైన ఏనుకూరులో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి థియేటర్ నుంచి..ప్రధాన సెంటర్ వరకు ర్యాలీగా..బయలుదేరి నినాదాలు చేసుకుంటూ ప్రధాన సెంటర్ వరకు చేరుకొని మానవహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి మాట్లాడుతూ..2026..2027 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచే ఉద్దేశంతో ఈ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య పూర్తి స్థాయి అందుతుందని ఆమె అన్నారు.కార్పొరేట్ స్థాయి విద్యార్థులకు మించి..ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత మైన విద్యను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్నారని ఆమె వివరించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని ఆమె కోరారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు..ఉచిత పాఠ్యపుస్తకాలు..నోట్ బుక్స్..రెండు జతల యూనిఫాం..సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం..నాణ్య మైన ఉచిత విద్య..వెనకబడిన విద్యార్థుల పట్ల వ్యక్తిగతమైన శ్రద్ధ..విశా లమైన తరగతి గదులు..అనుభవజ్ఞులైన..అర్హత గల ఉపాధ్యాయులచే విద్యాబోధన చేయడం జరుగుతుందని ఆమె అన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మంచి విద్యాబోధన పొందే విధంగా సహకరించాలని ఆమె తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. బడిబాట కార్యక్రమం ద్వారామన గ్రామంలోని ప్రతి తల్లిదండ్రి కి పిలుపు..మన పిల్లలను ప్రభుత్వ పాఠశా లల్లోని చేర్పిద్దామ న్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారంతా ఉన్నత స్థానాలకు ఎదిగారని..ఇప్పుడు కూడా ప్రభుత్వ పాఠశా లల్లో చదువుకుం టున్న విద్యార్థులు ఎన్నో ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నానని ఆమె అన్నారు.తల్లిదండ్రులు..పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తే..రూ.వేల ఫీజు లు చెల్లించాల్సి ఉంటుందని..ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే..పిల్లలకు ఎలాంటి ఫీజులు కట్టాల్సిన అవసరం లేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాఘవ రావు,శ్రీధర్,విజయలక్ష్మి, కస్తూరి,సులోచన,వర్జినియా,పుల్లయ్య,భీమ్ సింగ్, హత్తి రామ్,చంద్ర ప్రకాష్, శంకర్ రావు,రాంబాబు, ఇక్బాల్,నరసింహారావు,శ్రీ రామ్ మూర్తి,విద్యార్థులు పాల్గొన్నారు.



# నివాళులర్పించిన గ్రామ సర్పంచ్

## బాధిత కుటుంబానికి ఐదు వేలు ఆర్థిక సహాయం

కారేపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త

సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ గ్రామానికి చెందిన వట్టం వట్టం సుధాకర్ సోమవారం మృతి చెందగా గ్రామ సర్పంచ్ దండు



ప్రవీణ్ పాలకవర్గం సభ్యులు నివాళులర్పించి బాధిత కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఎట్టి సంధ్య రాణి, వార్డ్ సభ్యులు వాంకుడోత్ రమేష్, కుంజా కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అనుచరులు సపోవట్ నాగులు నాయక్,పుల్సాం భద్రం, కుంజా వెంకటేశ్వర్లు, పులసం లక్స్ య్య, హార్జ్య, రాములు, లక్ష్మణ్, సూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బుజ్జి తండ సర్పంచ్

కారేపల్లి ఏప్రిల్ 20: ప్రభాతవార్త

వేసవికాలంలో త్రాగునీటికి ప్రజల ఇబ్బంది పడకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశామని బజ్జ తండా గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు మండల పరిధిలోని బజ్జ తండా ప్రధాన రహదారి మార్గంలో బస్సు స్టేజి వద్ద చలివేంద్రాన్ని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రహదారి మార్గంలో వెళ్లే ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా చల్లని నీరును అందించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు పంచాయతీ పరిధిలో ఈ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. గ్రామపంచాయతీలో వేసవి నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్పంచాయతీ కార్యదర్శి ధారావత్ జ్యోతి గ్రామ పెద్దలు అజ్మీర హేమ్ల నాయక్,అజ్మీర శంకర్,రవి,సామ్య,బానోత్ హత్తీరాం,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# బహుజన మహనీయుల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ గౌడ్

నరసింహులపేట ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఈనెల 22వ తేదీన చిన్న గూడూరు మండలం గుండం రాజు పెల్లి గ్రామంలో ఒకే రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏకలవ్య దివంగత గునుగంటి బుచ్చయ్య గౌడ్ విగ్రహాలు ఆవిష్కరణ కార్యక్రమం ఉన్నందున ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్ గౌడ్ తెలిపారు సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విగ్రహాలు ఆవిష్కరణ ద్వారా బహుజన ఐక్యత సామాజిక చైతన్యం ఆత్మగౌరవం మరింత బలపడుతుందని ఇట్టి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా ఎమ్మెల్యే పూజలు





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద నూతనంగా ప్రతిష్ట చేస్తున్న బొడ్రాయికు భద్రాచలం శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో అన్నే సత్యనారాయణ మూర్తిసర్పంచ్ పొడియం సుబ్బారావు గ్రామస్తులు కొయ్యలముడి సాగర్ అలా వెంకటకృష్ణ మోతుకూరి శ్రీకాంత్ బొల్లోజు వేణు కొల్లి కాంతారావు కోటేశ్వరరావు దర్శి సాంబశివరావు శేఖర్ ఉప సర్పంచ్ ఖాదర్ పాషా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవరం గ్రామపంచాయతీలో సమస్యలు పరిష్కరించాలి

### - ప్రజా దర్బార్‌లో ఐటీడీఏ పీవోకు వినత పత్రం

### సమర్పించిన సర్పంచ్ రవి వర్మ



దుమ్ముగూడెం ప్రభాతవార్త : భద్రాచలం ఐ టి డి ఏ లో సోమవారం జరిగిన దర్బార్ లో ఐటీడీఏ పీవో రాహుల్ కి గౌరారం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్యామల రవివర్మ స్థానిక ప్రజలతో కలిసి స్థానికంగా నెలకొనిఉన్న సమస్యల శాశ్వత పరిష్కారం కోరుతూ ఒక వినతిపత్రం సమర్పించారు ఈ వినతిపత్రంలో దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని గౌరారం లింగాపురం పైడాకులమడుగు తాటివారిగూడెం గ్రామాల్లో గల 4 అంగన్వాడీ పాఠశాలలకు 3 జిపియస్ 1 ఎంపిపియస్ పాఠశాలలకు ప్రహరి గోడ గేట్ కిచెన్ షెడ్ నిర్మించాలని గత బిఆర్ యస్ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణాలు అసంపూర్ణంగా ఉండి విద్యుత్ సౌకర్యం తాగునీటి సౌకర్యం లేకుండా ఉన్నాయని వాటిని పూర్తిచేయాలని పేర్కొన్నారు అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పదుల సంఖ్యల్లో మూత్రపిండాల సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారు పెరుగుతున్నారని త్రాగు నీటి పరీక్ష చేయించాలనిఈ సమస్యల శాశ్వత పరిష్కారం కోరుతూ పీవో రాహుల్ కి సర్పంచ్ వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సున్నం రమేష్ శ్యామల సూర్యనారాయణ డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు తుర్రం లక్ష్మయ్య శీలం వెంకటేష్ శీలం ముత్యాలక్క సున్నం ముత్తయ్య కుంజా కనకమ్మ మడివి సమ్మక్క మట్టా వసంతరావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీఎంపీఎఫ్ పత్రాల పంపిణీ

రుద్రంపూర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, మార్చి 2025 నాటికి సంబంధించిన సీఎంపీఎఫ్ (సీఎంపీఎఫ్) పత్రాల పంపిణీ కార్యక్రమం సోమవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా హాజరైన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కాంట్రాక్ట్ ఉద్యోగులకు మార్చి 2025 వరకు సంబంధించిన సీఎంపీఎఫ్ పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమం, వారి భవిష్యత్ భద్రతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. సీఎంపీఎఫ్ పథకం ఉద్యోగుల భవిష్యత్తుకు ఆర్థిక భద్రతను కల్పించే కీలక సాధనమని పేర్కొన్నారు. భద్రతా దృష్ట్యా ప్రతి కాంట్రాక్ట్ ఉద్యోగి తప్పనిసరిగా బీమా (ఇన్సూరెన్స్) కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న వివిధ పథకాలను వినియోగించుకుని కుటుంబ భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (సివిల్) రామకృష్ణ, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ, ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహనరావు, ఎఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, ఐఎన్‌టీయూసీ తరపున పిట్ సెక్రటరీ సాగర్ పాల్గొన్నారు.

## పెనుబల్లిలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

పెనుబల్లి,ఏప్రిల్20,ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పెనుబల్లిలో ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన సందర్భంగా వీ.ఎం.బంజర్ లోని రింగ్ సెంటర్ నందు తెలుగుదేశం పార్టీ అభిమానులు, నందమూరి అభిమానులు,చంద్రబాబు నాయుడు అభిమానులు ఆధ్వర్యంలో 76వ జన్మదిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనగాల సాంబశివరావు మాట్లాడుతూ ఆనాడు స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడితే నేడు చంద్రబాబు నాయుడు తన విజన్ ద్వారా తెలుగు వారి కీర్తి ప్రతిష్టలను తెలుగువారి సత్తాను ప్రపంచ నలుమూలల సాటి చెప్పేలా చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి రాజేశ్వరరావు, ఎస్.డి. బాబు,కోమటి.కృష్ణారావు ఆచంటి.శ్రీనివాసరావు తాళ్లూరి. రవి,భూక్యా.ప్రసాదు గోగినేని.రమేష్,ఎర్రగొర్ల.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో అర్హులందరికీ పోషణ ఆహారం

కల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రాలలో అర్హులందరికీ పోషణ ఆహారం లక్ష్యంగా అందిస్తున్నామని అంగన్వాడి ప్రాజెక్టు అధికారిని నిర్మల జ్యోతి అన్నారు. కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గీతారెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అర్హులందరికీ పోషణ ఆహారం అందించి శరీరాభివృద్ధికి పౌష్టికంగా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు సలహాలు, సూచనలు, అవగాహన కార్యక్రమాలు ,వ్యక్తిగత శుభ్రత, ల పైప్రతిరోజూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు .అంగన్వాడి కేంద్రాలలో కోడిగుడ్డు, కురుకురే, బాలామృతం, పాలు లాంటి, పౌష్టికాహారం తల్లులకు పిల్లలకు అందించడం జరుగుతుందని ప్రతినెల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఉప సర్పంచ్ సుబ్బారావు కార్యదర్శి మహేష్ ఏఎన్ఎం నాగమణి అంగన్వాడి ఉపాధ్యాయులు ప్రభావతి, అన్నపూర్ణ, దమయంతి, యశోద ఏఎన్ఎం నాగమణి, లతోపాటు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొడి చెత్త, తడి చెత్తపై అవగాహన

కల్లూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



కల్లూరు మండల పరిధిలోని పలువురు సర్పంచులకు, కార్యదర్శులకు గ్రామాల్లో పొడి చెత్త తడి చెత్త పై అవగాహన కార్యక్రమం ఎంపీ ఓ ఏనుగు సురేష్ బాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త ద్వారా కంపోస్ట్ ఎరువు తయారుచేసి ఆర్థికంగా గ్రామపంచాయతీకి ఆదాయం తెచ్చుకోవచ్చని గ్రామంలో పలు రకాల కార్యక్రమాల ద్వారా ఆదాయాలను పెంపొందించుకోవచ్చని వివరించారు మండల పరిధిలోని గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు ఒక అవగాహనాపై కార్యక్రమాలను నిర్వహించినట్లయితే ఆర్థికంగా బలపడవచ్చు నని పేర్కొన్నారు. ముఖ్యంగా పెద్ద పంచాయతీలలో ఆదాయాలకు ఎక్కువగా అవకాశం ఉందని, వారు సర్పంచ్, కార్యదర్శులు, సిబ్బందితో అవగాహనగా కార్యక్రమాలను నిర్వహిస్తే ఆదాయ మార్గాలు ఎంపిక చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న కోరుకొండి గీతారెడ్డి ఎర్రబోయినపల్లి, శ్రీనివాసరావు బత్తులపల్లి లక్ష్మీ మ్మపురం నరేంద్ర పేరువంచ తదితర గ్రామాలకు చెందిన సర్పంచులు కార్యదర్శులు హాజరయ్యారు.